
# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 27, జనవరి 2025 | 16 పేజీలు


## త్రివర్ణ పతాకం రూపంలో ప్రకృతి మాత



2లో.. 76వ రిపబ్లిక్ డే దినోత్సవం

## పోలీసుల అత్యుత్సాహం



2 లో..

పలువురు గణతంత్ర వేడుకలు వీక్షించడానికి రాక

రోడ్డు పైన అడ్డుకున్న వైనం

ఉద్యోగులను కూడా అడ్డుకున్న పోలీసులు

వేడుకలు చూడకుండానే వెనుదిరిగిన పలువురు ప్రేక్షకులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా కేంద్రంలోని అందరూ క్యాంపులో గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో 76వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. గణతంత్ర వేడుకలు వీక్షించడానికి జగిత్యాల పట్టణంతోపాటు పరిసర ప్రాంతాల నుండి అనేకమంది ప్రతిసారి వస్తుంటారు కాగా గణతంత్ర వేడుకలు నిర్వహిస్తున్న స్టేజి ప్రాంతానికి చాలా దూరంలో మూడు వైపులా రోడ్డుపై పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాగా ఆ ప్రాంతంలో ఉన్న పోలీసులు పలువురీని లోనికి రావడానికి ఆపడం, ద్విచక్ర వాహనాలు వచ్చే వారిని లోనికి రానివ్వకపోవడం అనేక ఇబ్బందులు పెట్టడంతో..

## నేటి నుంచి జిల్లాలో నాలుగు పథకాలు అమలు..



2 లో..

రైతుభరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల అందజేత

నేతన్నలకు 4.56 కోట్ల చీరల ఉత్పత్తికి ఆర్డర్

పెండింగ్ సాగునీటిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ

జిల్లాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



సిరిసిల్ల బ్యూరో, జనవరి 26, ప్రభాతవార్త : ప్రజా ప్రభుత్వం ద్వారా జిల్లాలో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించిన నాలుగు పథకాలు అమలు చేస్తున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయం పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆదివారం నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల ..

16లో..



## విశిష్ట సేవలకు అత్యుత్తమ గుర్తింపు

**జమ్మికుంట మున్సిపల్ కమీషనర్‌కు కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ కమీషనర్‌గా సంవత్సర కాలంగా అత్యుత్తమ సేవలు అందిస్తున్న మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్‌కు, ఉత్తమ జిల్లా మున్సిపల్ కమీషనర్‌గా ఆదివారం గణతం త్ర్య దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ప్రశంస పత్రంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ ఆయాజ్ మాట్లాడుతూ వ్యాపార కేంద్రమైన జమ్మికుంటలో 30వార్డులలో ప్రజలు,ప్రజాప్రతినిధులు వార్డులలో ప్రజలకు కనీస..



2 లో..

విచారణ జరుగుతుండగా హైకోర్టుకు వెళ్లడం ఎందుకు

ఇది ఎపిసోడ్ ఒకటి మాత్రమే

ఇంకా ఐదు ఎపిసోడ్లు ఉన్నాయి

త్వరలో వాటి వివరాలు బయట పెడతా

ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్

## సహకార సంఘాల్లో భారీ అవినీతి

జగిత్యాలబ్యూరో, ప్రభాతవార్త: సహకార సంఘాల్లో అవినీతి జరిగిందని విచారణ చేపడుతుండగా సొసైటి లెక్కల సమాచారం తెలుపకుండానే హైకోర్టును ఎందుకు ఆశ్రయించాలో తెలపాలని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల అతిథి గృహంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో వ్యర్చాల జిల్లాలోని సహకార సంఘాలలో ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా డబ్బులు వాడుకున్నారని అంతే కాకుండా డబ్బులను ఎక్కడ ఖర్చు పెట్టారు ప్రభుత్వం నిబంధనల మేరకు ఏం డి రికార్డులు నమోదు చేయలేదని పేర్కొన్నారు.

# నేటి నుంచి జిల్లాలో నాలుగు పథకాలు అమలు..

మొదటి పేజి తరువాయి..

పథకాలు అమలు చేస్తూ, నూతన రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. నాలుగు విడుతల్లో 44 వేల 620 మంది రైతులకు 352 కోట్ల 74 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. మహాలక్ష్మీ పథకంలో జిల్లాలో సుమారు రూ.73 కోట్ల 41 లక్షల విలువ గల 1 కోటి 95 లక్షల మంది మహిళలు జీరో టికెట్లపై ప్రయాణం చేశారని తెలిపారు.

మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా ˇఇందిరా మహిళా శక్తిపేరుతో పథకానికి ప్రజా పభుత్వం శ్రీకారం చుట్టిందని ఇప్పటి వరకు మన జిల్లాలో 3 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించుకొని, విజయవంతంగా నిర్వహించుకుంటున్నామని కలెక్టర్ పెర్కొన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు 93 వేల 104 మంది కుటుంబాల బ్యాంక్ ఖాతాల్లో 7 కోట్ల 35 లక్షల 39 వేల రూపాయల సబ్సిడీ సొమ్ము జమచేయడం జరిగిందన్నారు.

గృహజ్యోతి కింద మార్చి 1, 2024 నుంచి డిసెంబర్ 2024 వరకు 9 లక్షల 44 వేల 834 జీరో బిల్లులు జారీ చేయడం జరిగిందని చెప్పారు.. ప్రభుత్వం 36 కోట్ల 36 లక్షల రూపాయలను చెల్లించడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రజా ప్రభుత్వం అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసిందని రూ.900 కోట్లకు పైగా పలు అభివృద్ది పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు. రూ. 75 కోట్లతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని తెలిపారు. ప్రజారోగ్యానికి భరోసా ఇచ్చేందుకు జిల్లాలోని ప్రభుత్వ దవాఖానల ద్వారా మెరుగైన కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ దవాఖానల్లో వైద్య సహాయాన్ని రూ.5 నుంచి రూ.10 లక్షలకు పెంచడం జరిగిందని, చందుర్తి, పెద్ద లింగాపూర్ లో పీహెచ్ సీలు ప్రారంభించడం జరిగిందన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా 13 వేల 861 మంది రోగులకు 33 కోట్ల 63 లక్షల 24 వేల విలువైన వైద్య సేవలు అందించడం జరిగిందని తెలిపారు. సిరిసిల్లలోని నేతన్నలకు నేతన్న పొదుపు, నేతన్న భరోసా, నేతన్న భద్రత పథకాలు అమలు చేస్తున్నామని వివిధ ప్రభుత్వ శాఖల క్లాత్ ఆర్డర్ పెండింగ్ బకాయిలు రూ 379.85 కోట్లను చెల్లించి, అలాగే 66 లక్షల ఆర్వీఎం క్లాత్ ఆర్డర్ కేటాయించడం జరిగిందని తెలిపారు. రూ.50 కోట్లతో ఏర్పాటు చేసిన యార్న్ బ్యాంక్ విజయవంతంగా కొనసాగుతుందని స్వశక్తి సంఘాల్లోని మహిళలకు ఒకే రకమైన 4.56 కోట్ల మీటర్ల చీరల ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల నేత పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం అందించిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఐటీఐలను అడ్వాన్స్డ్ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నదని జిల్లాలోని 546 ప్రభుత్వ విద్యా సంస్థల్లో 50 వేల 346 మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. జిల్లాలోని 13 కస్తుర్బాగాంధీ విద్యాలయాల్లో 3 వేలకు పైగా విద్యార్థులకు ఐఐటీ, నీట్ ఫౌండేషన్ కోర్సు, ఎంసెట్ ఇతర పోటీ పరీక్షల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ హాస్టల్ లలో డైట్, కాస్మొటిక్ చార్జీలు ప్రభుత్వం భారీగా పెంచడం జరిగిందని కామన్ డైట్ ద్వారా నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతున్నదని పెర్కొన్నారు. జిల్లాలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్ట్ లపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఏడాదిలోగా పనులు పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని ప్యాకేజ్ 9,10, 11, 12 పనులు పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) కు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 1 వేయి 531 ఎన్యుమరేషన్ బ్లాక్ ల పరిధిలో 1,92,432 ఇండ్లు సర్వే సకాలంలో పూర్తి చేశామని వివరించారు. జిల్లాలో 248 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, 37 వేల 398 మంది రైతుల నుంచి 2 లక్షల 11 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, రూ.490 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. అలాగే 12 వందల మంది రైతుల నుంచి 6 వేలకు పైగా మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం సేకరించి, రూ. 3 కోట్ల 8 లక్షల రూపాయలు 500 అదనపు బోనస్ కింద చెల్లించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఏడాది అయిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని సోమవారం ప్రజావాణిలో విజ్ఞప్తులు స్వీకరించి, వాటిని పరిష్కరిస్తున్నామని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంతోపాటు అన్ని మండలాల్లో ప్రత్యేక సేవా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

కల్లు గీత కార్మికులు చెట్టు నుంచి పడి ప్రమాదాల బారిన పడకుండా ఐఐటీ హైదరాబాద్ అభివృద్ధి చేసిన కాటమయ్య రక్షా సేఫ్టీ కిట్ గీత కార్మికులందరికీ ఉచితంగా అందజేస్తున్నామని జిల్లాలో ఇప్పటికే 400 మందికి కిట్లు అందించామని, 2024-25 సంవత్సరానికి గానూ జిల్లాలోని వివిధ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల పరిధిలోని 440 చెరువుల్లో 70.58 లక్షల చేప పిల్లలను 100 శాతం సబ్సిడీపై లక్ష్యానికి గాను 43.69 లక్షల చేప పిల్లలను నీటిలో విడుదల చేసినట్లు తెలిపారు

జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖకు పలు రోడ్ల నిర్మాణానికి రూ. 18 కోట్ల సీఆర్ఆర్ నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఆర్థిక పునరావాసం కింద దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్ బంక్ నిర్మించగా, జిల్లా అధికార యంత్రాంగం ఆద్వర్యంలో 24 మంది దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు ఉపాధి పొందుతున్నారు. 322 మంది దివ్యాంగులకు 674 సహాయ ఉపకరణాలు పంపిణి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 12 జాబ్ మేళాలు నిర్వహించి 1 వేయి 500 మంది నిరుద్యోగులకు ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పించామని దాదాపు 136 మంది స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ, బాషా పండితులు, పీఈటీల పోస్ట్ లు, గ్రూప్ 4 కింద 124 మంది పోస్ట్ లు భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని వివిధ శాఖల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్నామని నిరంతరంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల వద్దకు తీసుకువెళ్లడంతో పాటు వాటి విజయవంతానికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందిస్తున్న జిల్లా అధికారులందరికీ, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతలను కాపాడుతున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ సమాచారాన్ని నిరంతరం చేరవేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా జిల్లా వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.









## సహకార సంఘాల్లో భారీ అవినీతి

అప్పుడు ఒక మంత్రి హోదాలో ఉండి రొల్లవాగు ప్రాజెక్ట్ కి ఫారెస్ట్ క్లియరెన్స్ ఎందుకు తీసుకురాలేకపోయారు ఎందుకని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజానీకానికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం,ధర్మపురి నియోజకవర్గంలో ధర్మపురి మండలం కమలపూర్,వెల్గటూర్ మండలం చేగ్యం,ఎండపెల్లి మండలం రాజరంపల్లి,గొల్లపల్లి మండలం అబ్బాపూర్, పెగడపెల్లి మండలం ల్యాగల మర్రి గ్రామాల్లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రారంభం చేయడం జరుగుతుంది. ఈ సంధర్భంగా ధర్మపురి నియోజకవర్గ ప్రజల పక్షణ సిఎం రేవంత్ రెడ్డి కి,రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. సహకార సొసైటిల నుండి రైతుల వారి అవసరానికి లోన్లు తీసుకొని వాటిని సాగుకు మరియు ఇతరత్రా అవసరాలకు వినియోగించడం జరుగుతుంది. గత 10 సంవత్సరాల్లో నియోజకవర్గంలోనీ ధర్మపురి,పెగడపెల్లి,గొల్లపెల్లి సొసైటీలను బిఆర్ఎస్ పాలకులు,పార్టీ సొసైటి చైర్మన్లు మొత్తం నిర్వీర్యం చేయడం జరిగిందని పేర్కొన్నారు .. సొసైటిలలో గత 10 సంవత్సరాల్లో రైతుల డబ్బు ఎంత,ఎంత డ్రా చేశారు,ఎందుకు డ్రా చేశారు వాటి లెక్కలు ఏమిటి అని విచారణ జరపాలని 2.09.2024 నాడు సంబంధిత ప్రిన్సిపల్ సెక్రటరీ నీ కలిసి రిప్రసంటేషన్ ఇవ్వడం జరిగింద నీ పేర్కొన్నారు. దాని పైన హైదరాబాద్ నుండి విచారణ కమిటీ వచ్చి 10.09.2024 నుండి 23.09.2024 వరకు సొసైటిలపై విచారణ జరిపి నివేదికను తయారు చేయడం జరిగిందనీ ..అట్టి నివేదికను 25.09.2024 ప్రిన్సిపల్ సెక్రటరీ కి అందించాల్సి ఉండగా 24.09.2024 తేదిన బి.ఆర్.ఎస్ పార్టీ సొసైటి వారు మాపైన అన్యాయంగా విచారణ జరిపారు అంటూ హైకోర్టును ఆశ్రయించడం సరికాదని పేర్కొన్నారు. ఒక శాసన సభ్యుడిగా ప్రజా ప్రతినిధిగా రైతుల డబ్బులు ఎంత వచ్చాయి,ఎందుకు డ్రా చేశారు,ఎంత డ్రా చేశారు అని మాత్రమే అడగటం జరిగింది.దీని పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాపై కక్ష సాధింపు చర్యలు అని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. గుమ్మడికాయ దొంగ ఎవరు అంటే భుజాలు తడుముకున్నట్లు సొసైటి లెక్కల సమాచారం అడిగితే హై కోర్టును ఎందుకు ఆశ్రయించారో సమాధానం చెప్పాలి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ గొల్లపల్లి మండల అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, చైర్మన్ భీమ సంతోష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పోలీసుల అత్యుత్సాహం

మొదటి పేజి తరువాయి..

చాలామంది ప్రేక్షకులు లోనికి రాకుండానే అక్కడ నుండే వెను తిరిగి వెళ్లిపోయారు. అంతేకాకుండా గణతంత్ర వేడుకల పలు ప్రాంతాల నుండి ఉద్యోగులు వస్తుండగా వారిని కూడా పలు ప్రశ్నలతో లోనికి వెళ్లడానికి ఇబ్బందులు గురి చేసినట్లు పలువురు ఉద్యోగులు పేర్కొనడం గమనార్హం. దీంతో గణతంత్ర వేడుకలు వీక్షించడానికి ప్రేక్షకులు రాకపోవడంతో కుర్చీలన్నీ ఖాళీగానే ఉన్నాయి.



## త్రివర్ణ పతాకం రూపంలో ప్రకృతి మాత

76వ రిపబ్లిక్ డే దినోత్సవం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

ప్రకృతి మాత పుత్రిక.. ప్రజాస్వామ్య చిత్రిక... ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజాస్వామ్య చిత్రిక... వార్త దినపత్రిక 28వ వార్షికోత్సవం శుభ తరుణంలో 76వ భారత దేశ గణతంత్ర దినోత్సవం నాడు కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం సైదాబాద్ మండలంలో సూర్యాస్తమయం సమయంలో పంచభూతల సాక్షిగా ఆ ప్రకృతి మాత ప్రపంచంలోనే ప్రజాస్వామ్య స్ఫూర్తికి దర్పణంగా నిలిచిన భారతప్రజాస్వామ్య వ్యవస్థకు జేజేలు పలుకుతూ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తూ కనిపించిన అధ్భుతమైన... అరుదైన దృశ్యం... పంచభూతాల త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన దృశ్యం. సృష్టిలోనే అరుదైన ఈ దృశ్యం 140 కోట్ల భారతీయులను ఎంతగానో ఆకట్టుకున్న ఈ దృశ్యం చరిత్రలో సూర్యచంద్రులు ఉన్నంతకాలం... చరిత్రపుటలు చెరగనంతకాలం చిరస్థాయిలో ఉండిపోతుంది.

# క్రమ పద్ధతిలో చివరి లబ్ధిదారుడి వరకు ప్రతి పథకాన్ని అమలు చేస్తాం

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

జూలపల్లి,ప్రభాతవార్త:



జులపల్లి మండలం కోనరావుపేట గ్రామంలో ఆదివారం రోజున నిర్వహించిన నూతన ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విజయరమణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గతంలో తాను శాసనసభ్యులుగా ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించామని, గత పది సంవత్సరాలలో ఒక ఇండ్లు కూడా కొనరావుపేట గ్రామానికి ఇవ్వలేదని అన్నారు. కొనరావుపేట గ్రామంలో నేడు కొంత మందికి ఇండ్లు మంజూరు చేశామని, ఇండ్ల స్థలాలు లేని వారు కొంత మంది ఉన్నారని, వీరికి రాబోయే విడతలలో అందిస్తామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం కార్యచరణ ప్రారంభించిందని అన్నారు. గతంలో పేదలకు పని కల్పించేందుకు చట్టబద్ధతను కల్పిస్తూ ఉపాధి హామీ పథకాన్ని తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, ఆ నిరుపేద భూమిలేని లబ్ధిదారులకు నేడు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12,000/ రూపాయలు సంవత్సరానికి సహాయం అందించేందుకు నూతన పథకాన్ని ప్రారంభిస్తున్నామని, కొనరావుపేట గ్రామంలో కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ, తాసిల్దార్ స్వర్ణలత, మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష, జూలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గందు సంజీవ్, లోక జలపతి రెడ్డి, కొమ్ము పోచాలు, దార బోయిన నర్సింగ్ యాదవ్, సిరికొండ కొమురయ్య, శేఖర్, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### పేకాట స్థావరంపై దాడి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని మోహన్‌రావుపేట్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు కోరుట్ల ఎస్సై శ్రీకాంత్ దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 5గురిని పట్టుకొని రూ. 5వేల 50నగదుతో పాటూ వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు.

### ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కథలాపూర్, ప్రభాతవార్త :

జనవరి 26 సిరికొండ గ్రామానికి చెందిన కనికరపు నర్సయ్య అను వ్యక్తి శనివారం రోజున ఉదయం తన భార్యతో గొడవ పడి ఆమెను ఇష్టం వచ్చినట్లు కొట్టగా ఆమె తన తల్లిగారింటికి వెళ్లడంతో నర్సయ్య జీవితంపై మనస్తాపం చెంది క్షణికావేశంలో తన ఇంటి బెడ్ రూమ్ లోని స్లాబుకు గల ఫ్యానుకు చీరతో ఉరి వేసుకొని చనిపోయినాడని మృతుని తమ్ముడు కనికరపు తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నవీన్ కుమార్ తెలిపారు.

### రెండు ట్రాలీ ఆటోలు ఢీ

చందుర్తి జనవరి 26 ప్రభాతవార్త :

చందుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ బస్టాండ్ వద్ద రెండు ఆటోలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం సిద్దిపేట చెందిన ట్రాలీ ఆటో కోరుట్ల కు వెళ్లి తిరిగి వస్తుండగా, చందుర్తికి చెందిన ట్రాలీ ఆటో మల్యాల కు వెళుతుండగా మూలమలుపు వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఆటోలు ధ్వంసం కాగా, డ్రైవర్లకు స్వల్ప గాయాలు అయినట్లు తెలిపారు. ఈ సంఘటనపై విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

### అనంతపల్లిలో సంక్షేమ పథకాల ప్రొసిడింగ్స్ అందజేత

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలంలోని అనంతపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రొసీడింగ్ కాపీలను జడ్పీ సీఈవో వినోద్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పైలెట్ గ్రామంలో అనంతపల్లి గ్రామాన్ని ఎంపిక చేసి ప్రతి ఒక్క లబ్ధిదారునికి నేరుగా ప్రొసీడింగ్ కాపీలను అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కాలే నారాయణ రెడ్డి, ఎంపీడీవో జయశీల, మండల వ్యవసాయ అధికారి ప్రణీత, పంచాయతీరాజ్ అధికారి శ్రీధర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్, మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలున్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం

కొనరావుపేట, ప్రభాతవార్త.

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేసిన ప్రజా సేవకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కొనరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ ఎలగందుల భిక్షపతి మాట్లాడారు. ఎంఆర్‌పిఎస్ కొనరావుపేట మండల అధ్యక్షులు కొమ్ము రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గొర్రె సుధాకర్, కుమ్మరి దిలీప్, బొద్దు శంకర్, జింక అనుక్, మునిగే లక్ష్మణ్, బుర్ర స్వామి, మల్యాల నాగరాజు, మల్యాల మనోజ్, కన్నం వరలక్ష్మి అంజయ్య తదితరులున్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- మండల ప్రత్యేకాధికారి, ఆర్డీఓ రాజేశ్వర్

కొనరావుపేట, ప్రభాతవార్త.



అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అంద జేస్తుందని మండల ప్రత్యేకా ధికారి, ఆర్డీఓ రాజేశ్వర్ అన్నారు. ఆది వారం మండలంలోని కొల నూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై ప్రొసిడింగ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వం నాలుగు ప్రభుత్వ పథకాలను ప్రారంభించిందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియని స్పష్టం చేశారు. గ్రామంలో 30 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు, 20 మందికి రేషన్ కార్డులు, 16 మందికి ఆత్మీయ భరోసా, 11లక్షల 81వేల మొత్తం రైతు భరోసా గ్రామంలో రైతులకు ఖాతాల్లో జమా అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, పిడి చిన్నయ్య, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, ఎంపిడిఒ శంకర్ రెడ్డి, హౌసింగ్ డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, డిఈఇభాస్కర్, ఎంపిఒ ఆర్ఐలు రజని, రాజశేఖర్, మాజీ సర్పంచ్ బొజ్జ వసంత, మల్లేశం, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

## కార్యకర్తలకు బాధ్యతల అప్పగింత

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలంలో బిజెపి పార్టీ సంస్థాగత బలోపేతానికి మండల అధ్యక్షుడు మిర్యాల్‌కర్ బాలాజీ పలువురు కార్యకర్తలు బాధ్యతలను అప్పగించారు. మండల ప్రధాన కార్యదర్శిగా వెంకట్రావుపేటకు చెందిన భైరగోని సురేష్, ధర్మారంకు చెందిన మైలారం వెంకటేష్‌కు మండల కోశాధికారి, వట్టిమల్లకు చెందిన ఎడ్ల సుధాకర్‌కు ఉపాధ్యక్ష బాధ్యతలు, నాగారంకు చెందిన అన్నివేని రాములుకు కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు అప్పగించారు.

## లబ్ధిదారులకు ప్రొసిడింగ్‌ల అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామ పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్‌ను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి కాళిందిని పాల్గొని జాబితాలో వచ్చిన అర్హులైన లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్‌ను అందించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సర్వే ఆధారంగా పూర్తి పారదర్శకంగా అర్హుల జాబితాను ఎంపిక చేయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తుందని, ఈ జాబితాలో రానివారు ఆందోళనకు గురి కావద్దని, చివరి అర్హుని వరకు ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించేలా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుమన్, ఎంపిడిఓ సురేష్, ఎంపిఓ గోవర్ధన్, మండల వ్యవసాయాధికారి అనూష, ఎస్ఐ గోపతి నరేష్ తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలకు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెలుకల జితేందర్ యాదవ్ తల్లి పాపమ్మ మృతి చెందగా శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, యువ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదివారం పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన బండ రామకృష్ణ ఇటీవల ఆత్మహత్య చేసుకోగా, వారి కుటుంబ సభ్యులను శ్రీనుబాబు పరామర్శించి, సంతాపం ప్రకటించారు. కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, నాయకులు మద్దెల రాజయ్య, వెలుకల సుధీర్ యాదవ్, దాసరి చంద్రమౌళి గౌడ్ తదితరులున్నారు.

## ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

కొనరావుపేట, ప్రభాతవార్త.



76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కొనరావుపేట మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శంకర్ రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, ప్రభుత్వ వైద్య శాలలలో డాక్టర్ వేణు మాధవ్, సింగల్ విండో కార్యాలయంలో చైర్మన్ బండ నర్సయ్య, సంకినేని రాంమోహన్ రావు, కాంగ్రెస్ కార్యాలయంలో ఫిరోజు పాషా, టిఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, బిజెపి మండల అధ్యక్షుడు బాలాజీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులున్నారు.

## పలు ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మార్వో కార్యాలయంలో, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎంపీడీవో, ఎమ్మార్వో, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వివిధ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెలుకల జితేందర్, యుగేంధర్ తల్లి పాపమ్మ ఆదివారం మృతి చెందగా, ఆమె అంతిమ యాత్రలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పాల్గొన్నారు. జితేందర్, యుగేంధర్‌లను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా మృతురాలి పాడెను మోసి కన్నీటి వీడ్కోలు పలికారు. వారి వెంట కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలున్నారు.

# పట్టణంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా




## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త





భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కోరుట్ల పట్టణంతో పాటూ మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, పోలీస్ స్టేషన్‌లో సిఐ సురేష్‌బాబు, ఎస్సైలు శ్రీకాంత్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బట్టు తిరుపతి, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ జివాకర్, ఎమ్మార్వోలో ఎంఈఓ గంగుల నరేశం, ఆర్టీసీ కార్యాలయంలో డిపో మేనేజర్ నరేందర్, బీజేపీ ఆధ్వర్యంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు బింగి వెంకటేష్, కాంగ్రెస్



ఆధ్వర్యంలో జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావులతో పాటూ ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. కోరుట్ల ప్రెస్‌క్లబ్, టీయూడబ్ల్యూజే ఐజేయూ, పద్మశాలీ సంఘం, చేనేత సహకారం సంఘం, గౌడ సంఘం, ట్రాక్టర్, వ్యాన్, ఆటో, మెకానిక్ అసోసియేషన్, ఎల్‌ఐసీ కార్యాలయం, లయన్స్‌క్లబ్, ఆనంద్‌నగర్ సంక్షేమ సంఘం, తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం, హైదర్‌గూడ, తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్, వృద్ధుల సంక్షేమ సంఘం, కాంగ్రెస్, బీజేపీ, ఏబీవీపీలతో పాటూ పలు యువజన సంఘాల నాయకులు, పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. పట్టణంలోని పలు కూడళ్ల వద్ద పలు విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులచే విన్యాశాలు, నృత్యాలు, కరాటే పోటీలు వంటివి ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో ఆయా కుల, యువజన సంఘాలు, అన్ని పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కథలాపూర్‌లో...**

కథలాపూర్ : జాతీయ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండల కేంద్రంతో పాటూ మండలంలోని అన్ని గ్రామాల్లోని గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో, తహశీల్దార్ కార్యాలయంలో, పోలీసు స్టేషన్‌లోలతో పాటూ పలు బీజేపీ, టీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

**మేడిపల్లి/భీమారంలో...**

మేడిపల్లి : జాతీయ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండల కేంద్రంతో పాటూ మండలంలోని అన్ని గ్రామాల్లోని గ్రామ పంచాయితీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, టీఆర్‌ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద టీయూడబ్ల్యూజే ఐజేయూ ఆధ్వర్యంలో కోరుట్ల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ ఎన్నికలను సీనియర్ నాయకులు బి.వి.రంగారావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోగా అధ్యక్షునిగా బట్టు హరికృష్ణ, కార్యదర్శిగా చలిగంటి వినోద్‌కుమార్, కోశాధికారి రాము, ఉపాధ్యక్షులుగా సకినవీటి సత్యరావు, నీలి అనీల , ఎండి.ముబీన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన ఎన్నికైన కార్యవర్గ సభ్యులను కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నం అనీల్, కొంతం రాజు, దారిశెట్టి రాజేష్, ఇందూరి సత్యం, తిరుమలవాసు, అశోక్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఉత్తమ లెక్చరర్ ప్రసాంశపత్రం అందుకున్న ఇమ్రాన్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ చేతుల మీదుగా స్థానిక జూనియర్ కళాశాల హిందీ జూనియర్ లెక్చరర్ డాక్టర్ ఎండి.ఇమ్రాన్ ఖాన్ ప్రసంశాపత్రాన్ని అందుకున్నారు. గతంలో ప్రభుత్వ జూనియర్ లెక్చరర్‌గా కొడిమ్యాల, రాయికల్‌లో హిందీ లెక్చరర్‌గా పనిచేసి అత్యుత్తమ ఫలితాలు సాధించాడు. ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న పలువురు పేద విద్యార్థుల పరీక్షా ఫీజు చెల్లించడం పాటూ స్టడీ మెటీరియల్స్ అందించి ప్రోత్సహించాడు. ప్రసంశాపత్రాన్ని పొందిన లెక్చరర్‌ను ప్రిన్సిపాల్ ఎండి.గౌస్‌రెహ్మాన్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

## స్పోర్ట్స్ కిట్ ప్రధానం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని స్వామి వివేకానంద కళాశాల మైదానంలో జరుగుతున్న కోరుట్ల ప్రీమియర్ లీగ్‌లో నాగ్ సిక్సర్స్ టీంకు స్పోర్ట్స్ కిట్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ అందజేశారు. క్రీడాకారులకు కరచలనం చేసి కేపీఎల్ రాణించి కప్ సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైయం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల అభివృద్ధికి పాటుపడేది కాంగ్రెస్ ప్రభుత్వం

కోరుట్ల, ప్రభాతవార్త



పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడేది కాంగ్రెస్ ప్రభుత్వం అని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఆదివారం జువ్వాడి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పునర్నిర్మాణం కోసం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.గత రెండు రోజుల క్రితం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జరిగిన గ్రామ సభలో మాజీ సర్పంచ్ ఐదు సంవత్సరాల క్రితం చేసిన పనులకు బిల్లు రాలేవని అధికారుల ముందు కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడం హాస్యస్పదంగా ఉందన్నారు. కల్వకుంట్ల కుటుంబం 10సంవత్సరాలు పరిపాలించి ఒక్క రేషన్‌కార్డు కూడా ప్రజలకు ఇవ్వలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఒక సంవత్సరంలోనే ఇచ్చిన అన్ని హామీలు అమలుకు పూనుకోవడం చూసి బీఆర్‌ఎస్ నాయకులు బెంబేలెత్తున్నారన్నారు. ఇప్పటికైనా బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయకుండా అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లాల జలపతిరెడ్డి, తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, సత్యనారాయణ, వెంకటేష్, సదానందచారి, జలపతిరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు పట్టణంలోని చికెన్, మటన్, బీఫ్, చేపల సెంటర్లలో మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. మాంసం విక్రయిస్తున్న మాంసంపై పినాయిల్‌ను చల్లి జరిమాన విధించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ బాలె అశోక్, జగదీశ్, సానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్లు లేని వాహనాలకు జరిమానాలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద కోరుట్ల సీఐ సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఆదివారం వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారిపై నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు, పార్కింగ్ సరిగా లేని 25 వాహనాలను గుర్తించి సీజ్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల పనుల ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని 33వ వార్డులోని పలు రోడ్ల నిర్మాణాలకు రూ. 5లక్షల నిధులు ఎంపీ ల్యాడ్స్ నుండి విడుదల అయ్యాయి. ఇట్టి నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆ వార్డు కౌన్సిలర్ రుద్ర సుజాతశ్రీనివాస్‌లు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ నిధుల నుండి 33వ వార్డులోని పలు సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు విడుదలయ్యాయని, నిధుల విడుదల కోసం కృషి చేసిన ఎంపీ అరవింద్‌కు వార్డు ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## బస్తీ దవాఖాన ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని 23వ వార్డులో ఏసుకొనిగుట్టలో స్థానిక వార్డు కౌన్సిలర్ పుప్పాల ఉమాదేవి ప్రభాకర్ ఆధ్వర్యంలో బస్తీ దవాఖానను తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మెన్ తాహెర్ బిన్ హమ్ దాన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి సంక్షేమం అని, అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం కాం గ్రెస్ పార్టీ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండలాధ్యక్షుడు కొంతం రాజం, నాయకులు సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ, సమానత్వం విలువలతో మన రాజ్యాంగం

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



స్వేచ్ఛ,సమానత్వం విలువలతో మన రాజ్యాంగం కట్టుబడి ఉన్నదని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు 76 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు కార్యాలయ అధికారులకు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ....ఎందరో త్యాగధనుల ఫలితం మే గణతంత్ర దినోత్సవం అని వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలి అని వారి త్యాగఫలం ద్వారా మనం ఈరోజు ఎంత స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపినారు. మనకు స్వాతంత్రం వచ్చిన తరువాత సమాజంలో ఏ విలువలకు కట్టుబడి ఉండాలి అనేది రాజ్యాంగంలో రూపొందించబడింది తెలిపారు. స్వేచ్ఛ ,సమానత్వం ,సౌభ్రాతృత్వం అనే విలువలతో మన రాజ్యాంగం రూపొందించబడింది అని ఈ యొక్క రాజ్యాంగానికి కట్టుబడి ప్రతి ఒక్క చట్టం అమలు చేయబడుతుంది అని తెలిపారు. ఈ చట్టాలను అమలు చేసే బాధ్యత అందరికంటే ముందుగా పోలీసు డిపార్ట్మెంట్ పై ఉందని కాబట్టి ఈ యొక్క విలువలను మరొకసారి గుర్తు చేసుకుంటూ ఈ యొక్క విలువలకు కట్టుబడి చట్టాలను అమలు చేస్తామని, జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు,డీఎస్పీ రంగారెడ్డి, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, రామకృష్ణ, వేణు ఆర్.ఐ. లు హెడ్ క్వార్టర్ సిబ్బంది, మరియు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు .మండలం కేంద్రం లో తహసీల్దార్ ముంతాజ్ బుద్దిన్, డిటి శ్రీనివాస్, ఆర్ ఐ శ్రీనివాస్, అరేయ్ రాహుల్,మండల పరిషత్ అఫీసులో ప్రత్యేక అదికారి దేవప్రసాద్, ఎంపీడీవో లచ్చాలు ,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ కుమారస్వామి,వ్యవసాయ అఫీసులో ఏవో రాజ్ కుమార్, ఏఈఓ వినోద్ , శిరీష,మండల విద్యాదికారి కార్యలయం లో ఎంఈఓ నాగభూషణం, సహకార సంఘాల్లో చైర్మన్లు,మండలం లోని అన్ని గ్రామ పంచాయతి లలో ప్రత్యేకాదికారులు, కార్యదర్శులు , మండలంలోని అన్ని బ్యాంకులు బ్యాంకు మేనేజర్లు,ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలో హెచ్ ఎమ్ లు, మండలం లోని వివిద సంఘ భవనాలలో సంఘ అద్యక్షులు జాతీయ పతాకావిష్కరణ చేశారు. విద్యార్థి,విద్యార్థినిలకు భహుమతులు,స్వీట్లు పంపిణీ చేశారు.అలాగె మండలం లోని అన్ని పాఠశాల లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సాంస్కృతి కార్యక్రమాలు విద్యార్థులంతా దేశభక్తి గేయాలతో అందమైన నృత్యాలతో అభిమానం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అద్భుతమైన ఆంగ్ల వ్యాకరణ ఉపన్యాసాలతో ప్రజలందరి అభిమానం చురుకొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ జెడ్పి చైర్పర్సన్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం తిప్పనపట గ్రామ శివారులోని జగిత్యాల జిల్లా మున్నూరు కాపు కళ్యాణ మండపంలో మున్నూరు కాపు కుల బాంధవులతో కలిసి గణతంత్ర వేడుకల్లో పాల్గొని మున్నూరు కాపు నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావసంతా సురేష్ అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్గా ఉన్నప్పుడు రూపాయలు 50 లక్షల నిధులు కేటాయించగా వాటి నిర్మాణ పనులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో కళ్యాణ మండపం అధ్యక్షులు బండారి రాజ్ కుమార్ ప్రధాన కార్యదర్శి తోట మల్లికార్జున్ మున్నూరు కాపు వర్తక వ్యాపార సంఘం అధ్యక్షులు దీటి అంజయ్య పటేల్ ప్రధాన కార్యదర్శి జంగిలి రవికుమార్ సలహాదారులు గోవిందుల రాజన్న రంగు గోపాల్ పడాల తిరుపతి అడవ గంగన్న సిరిపురం రాజేశం మాసం రమేష్ జంగిలి మల్లికార్జున్ చుక్క నవీన్ భారతపు లింగారెడ్డి ములాసపు రాజన్న చిట్ల అంజన్న పిట్ట ధర్మరాజు కొక్కు గంగాధర్ వంగల రమేష్ కొలగాని మధుసూదన్ చీటీ లక్ష్మీనారాయణ చిత్తారి లింగారెడ్డి ఏనుగుల రాజేందర్ సిద్ధం రాజశేఖర్ రాచమల్ల రాజేందర్ జున్ను సంతోష్ రామిడి మల్లయ్య పుప్పాల గంగాధర్, తిరుపురం సాయికృష్ణ తిరందాస్ రాజేందర్ చిట్ల రవి కొలగాని అరుణ్ కుమార్ తూమ్ గంగాధర్ వొడ్నాల రాజేందర్ గాదె అశోక్ ఎర్ర నరేష్ వరద మల్లేశం ఎర్రం చంద్ కుమార్ పిట్ట రాజన్న ,చిట్ల శ్రీనివాస్ వొడ్నాల మహేష్ కొమ్మునేని మల్లేశం తాటికాయల భాస్కర్ ,కొక్కు రవి జంగిలి మల్లేష్ బలిజపెల్లి భూమయ్య రౌతు రాజిరెడ్డి కొత్త నరేష్ తిరుపురం రామచందర్ తీగల సూర్య ప్రసాద్ గంగం సుభాష్ రాచకొండ నాగరాజు గుగ్గిళ్ళ వెంకటి కొలగాని వెంకన్న దండె భూమేష్ పోలు కిషన్ సిద్ధం మురళి సిరిపురం శ్రీకాంత్ పుప్పాల రెడ్డి రాచకొండ నాగరాజు సైడ్ల శ్రీనివాస్ నీలి ప్రతాప్ కొల్లూరి హరీష్ ,వొడ్నాల రవీందర్ కొక్కు ఉదయ్ కుమార్ సర్వ దేవేందర్ పిట్ట రాజు కొక్కు ధరి భారతపు గంగాధర్ నవ్వ మల్లయ్య దొన కంటి కిరణ్ కుమార్ కందుకూరి శ్రీనివాస్ బూసి రాజేష్ చిట్ల జగన్ నలవాల సాయికుమార్ చక్రాల కృష్ణ మాసం రమేష్ రాజేష్ ఎల్ నాగరాజు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత రక్త పరీక్షా శిబిరాన్ని నిర్వహించిన కనెక్ట్ ల్యాబ్ నిర్వాహకులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామాలు తిప్పన్నపేట గోపాల్ రావు పేట గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా కనెక్ట్ ల్యాబ్ నిర్వాహకులు రక్త పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు ఈ శిబిరంలో అవసరమైన ఆరోగ్య పరీక్షలు ఉచితంగా అందించగా అదనపు పరీక్షలు కోసం కనీస ఛార్జీలకు అందుబాటులో ఉంచారు ఈ ఆరోగ్య శిబిరం ద్వార గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కనెక్ట్ ల్యాబ్ యొక్క కీలక బృంద సభ్యులు ఫణిభూషణ్ (బ్రాంచ్ మేనేజర్) బాబురావు (మార్కెటింగ్ మేనేజర్) నరేష్కుమార్ (ల్యాబ్ ఇన్ఛార్జ్) ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు రౌతు గంగాధర్ (మాజీ సర్పంచ్) గ్రామ సభ్యులు వెంకటేష్ శివ కుమార్ రాజేష్ మల్లేష్ శేఖర్ గ్రామస్తులు ఈ శిబిరంలో పాల్గొన్నారు

## రాయికల్ మండల ప్రెస్ క్లబ్ జేఏసీ నూతన పాలక వర్గం ఏకగ్రీవం

రాయికల్ ప్రభాతవార్త :



రాయికల్ మండల ప్రెస్ క్లబ్ నూతన పాలక వర్గం రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఇట్టి ఎన్నికల్లో మండల ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులుగా వాసరి రవి,ప్రధాన కార్యదర్శిగా కడకుంట్ల జగదీశ్వర్,కోశాధికారిగా మచ్చ శేఖర్,ఉపాధ్యక్షులుగా చింతకుంట సాయికుమార్, నాగిరెడ్డి రఘుపతి,సంయుక్త కార్యదర్శి గంగాధర్ సురేష్, సాంస్కృతిక కార్యదర్శిగా ఏద్దండి ముత్యపు రాజు,నిజనిర్ధారణ కమిటీ సభ్యులుగా సింగిడి శంకర్, నాగమల్ల శ్రీకర్,పటేల్ నరేందర్ రెడ్డి ,గుర్రాల వేణు,ఎండి ముజాఫర్,బోంగోని శ్రీనివాస్, బొమ్మ కంటి వెంకటరమణ, సయ్యద్ రసూల్,ఎనుగంటి రవి, కార్యవర్గ సభ్యులుగా కల్లెం శ్రీనివాస్,అనుపురం లింబాద్రిగౌడ్, ఇమ్మడి విజయ్ కుమార్,బొమ్మకంటి నాగరాజు,మిగితా సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన పాలక వర్గం సభ్యులను వివిధ పార్టీల నాయకులు,అధికారులు అభినందించారు.

## ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీస్ స్టాల్ ప్రదర్శన

-చూపరులను ఆకట్టుకున్న డాగ్స్ స్క్వాడ్ ప్రదర్శన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో పోలీస్ శాఖ వారిచే ఏర్పాటు చేయబడిన స్టాల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ యొక్క స్టాల్ లో పోలీస్ వ్యవస్థ పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఉపయోగించే అధునాతన సాధనాలు, పోలీస్ శాఖ అవలంబిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ క్రైమ్, షీ టీమ్స్, ఫ్రింగర్ ప్రింట్, కమ్యూనికేషన్, బాబ్ డిస్పోసల్ టీమ్, ఆయుధాల గ్యాలరీ, డాగ్ స్క్వాడ్ , మొదలగు వాటి పై సవివరంగా తెలియజేసేందుకు ఏర్పాటుచేసిన స్టాల్స్ ల ప్రదర్శన అందరిని ఆకర్షించింది.

## కండ్లపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రత్యేక గ్రామసభ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రత్యేక గ్రామ సభ లో రిపబ్లిక్ డే రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు రైతు భరోసా ఇందిరమ్మ ఇళ్ళు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అర్హులకు మంజూరు పత్రాల పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఆర్డివో మధుసూదన్, మండల ప్రత్యేక అధికారి డా నరేష్ ఎమ్మార్వో శ్రీనివాస్ ఎంపిడిఓ రమాదేవి, ఎంపిఓ రవిబాబు మాజీ సర్పంచ్ లు రజిత శేఖర్ బొడ్డు మాజీ సర్పంచ్ చందా రాధా కిషన్ దామోదర్ నాయకులు రవి సుధాకర్ రావు నక్క హరీష్ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రజా పాలన పథకాలు ప్రారంభోత్సవం

ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన సంక్షేమ పథకాలు పైలెట్ ప్రాజెక్టు కింద గణతంత్ర దినోత్సవం సందర్భంగా చిత్ర వేణి గూడెంలో ఘనంగా ప్రారంభించారు. పైలట్ ప్రాజెక్టు కింద విడుదల చేసిన సంక్షేమ పథకాలలో నూతన రేషన్ కార్డులు 3 మంజూరు కాగా కుటుంబ సభ్యులతో కలిపి పది రేషన్ కార్డులు మొత్తంగా 13 రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 15 మందికి, రైతు భరోసా 154 మందికి, ఇందిరమ్మ ఇండ్లు 96 మందికి మంజూరై ప్రొసీడింగ్ లెటర్స్ అందజేశారు. ఈ సందర్భంగా మండల అధికారులు స్పెషల్ ఆఫీసర్ దేవప్రసాద్, ఎమ్మార్వో ముంతాజ్ బుద్ధిన్, ఎంపీడీవో లచ్చాలు మాట్లాడుతూ సంక్షేమ పథకాల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని గ్రామంలో ఇంకెవరికైనా మంజూరు కాని వారికైనా మళ్లీ అప్లై చేసుకుంటే రెండవ లిస్టులో వారిని పరిశీలిస్తామని, ఎటువంటి పక్షపాతం లేకుండా అర్హులైన వారి జాబితా నుండి ఎన్నిక చేసిన వారికి ప్రొసీడింగ్ లెటర్స్ అందజేశామని పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందజేసేందుకు తమ అధికారులు అందరూ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ఎవరికి ఎటువంటి సహాయం కావాలన్నా గ్రామాలలో కార్యదర్శులు అందుబాటులో ఉంటారని వారి ద్వారా తగిన సమాచారం తెలుసుకొని అర్హత ఉన్నవారు అప్లై చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ ,ఎమ్మార్వో, ఎంపీడీవో , చిత్రవేణి గూడెం గ్రామ స్పెషల్ ఆఫీసర్ మరియు ఎంఈఓ నాగభూషణం,డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్,గిరిదావర్ శ్రీనివాస్,ఏపీవో స్వప్న, ఏవో రాజ్ కుమార్, గ్రామ కార్యదర్శి ఆదిత్య, కానిస్టేబుల్ వెంకటేష్,వివిధ గ్రామాల కార్యదర్శులు, మండల సిబ్బంది,ఫీల్డ్ అసిస్టెంట్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మారుతి, చుంచు నరేందర్, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కృష్ణారావు**

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికి అందిస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు. మండలంలోని విట్టంపేట గ్రామంలో ఆదివారం నిర్వహించిన ప్రజా పాలన ప్రత్యేక గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు 30 మందికి , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 18, ఇందిరమ్మ రైతు భరోసా 319, నూతన రేషన్ కార్డులు 65, రేషన్ కార్డుల్లో చేర్పులు చేసుక్ను 56 వాటిని మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూనగోవర్ధన్, అధికారులతో పాటు స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఉపాధి హామీ పనులకు రాని వారికి కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించడం, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల లిస్ట్ లో ఉన్న పేర్లను రాత్రికి రాత్రి తొలగించి అర్హులైన నిజమైన పేద వారికి కాకుండా..ధనికులకు, ఆస్తులు ఉన్న వారికి అందజేశారని పలువురు కాంగ్రెస్ నాయకులు, అధికారులను నిలదీశారు. నిజమైన పేదవారికి సంక్షేమ పథకాలు అందించకుండా ఉద్దేశపూ రకంగా పేర్లు తొలగించడం సరియైన పద్ధతి కాదని మాజీ సర్పంచ్ ఆకుల రాజారెడ్డి అధికా రులను నిలదీశారు. దీంతో కొద్దిసేపు గందరగోళ వాతావరణం నెలకొనగా.. అధికారులు, నాయకులు జోక్యం చేసుకుని జాబితాలో పేర్లు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని, తిరిగి సర్వే జరిపి అర్హులకే పథకాలను అందేలా చూస్తామని నచ్చజెప్పడంతో శాంతించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ.. గత పదేండ్లలో రేషన్ కార్డులు ఇవ్వకుండా గత ప్రభుత్వం విస్మరిస్తే, సీఎం రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందిస్తుందన్నారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా రైతు భరోసా కింద పెట్టుబడి సాయంగా ఎకరానికి రూ. 12వేలను రెండు విడతలో జమచేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల జారీ, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లను కూడా అర్హులను గుర్తించి అందిస్తుందని ఎవరు కూడా ఆద్యైర్యపడొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేశ్వర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ రాజ్ మహమ్మద్, ఏపీఓ తిరుపతిరావు, ఏవో దీపిక, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, ఆకుల లింగారెడ్డి,కాంగ్రెస్ మండల,పట్టణ అధ్యక్షులు తిపిరెడ్డి అంజిరెడ్డి,జెట్టి లింగం, సూర్యప్రకాశ్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## శ్రీ గురుదత్త బ్రాహ్మణ సంఘం కార్యవర్గం ఎన్నిక

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:**



పట్టణంలోని శ్రీ గురదత్త బ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గం ఎన్నికలు ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించారు. అధ్యక్షులుగా బ్రహ్మశ్రీ దోమకొండ సత్య కృష్ణ ప్రసాద్ శర్మ , ఉపాధ్యక్షులుగా బ్రహ్మశ్రీ నారంభట్ల గిరిధర్ శర్మ, ప్రధాన కార్యదర్శిగా బ్రహ్మశ్రీ మేడిపల్లి మోహన కృష్ణ శర్మ, కోశాధికారిగా బ్రహ్మశ్రీ మునుగోటి రవికుమార్ శర్మ, నియమితులయ్యారు. ఈ కార్యవర్గానికి బ్రాహ్మణ సంఘం సభ్యులు అభినందనలు తెలియజేస్తూ.. మెట్పల్లి శ్రీ గురుదత్త బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని హర్షం వ్యక్తం చేశారు.

## రక్త దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుండాలి

**ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ గంగ సాగర్**

**మెట్‌పల్లి అర్బన్ ,ప్రభాతవార్త :**



మనిషి రక్తంలోని ప్రతి కణం వ్యక్తి ప్రాణాన్ని కాపాడుతుందని, రక్త దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ గంగ సాగర్ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని దుబ్బవాడలో ఆల్ హూధ వెల్ఫర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఆల్ హూధ వెల్ఫర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం సంతోషదాయకమని యువత ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. త్వరలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆద్వర్యంలో గంజాయి, మత్తు పదార్థాల నివారణ కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామన్నారు.ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులను ఆల్ హూధ ఫౌండేషన్ అధ్యక్షుడు మహమ్మద్ పాదుల్లా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి, కౌన్సిలర్ ఒజ్జేల బుచ్చి రెడ్డి, డాక్టర్ లు ఆనంద్ బాబు, జాకబ్ కిరణ్, వెంకట్ రెడ్డి, సాయి కృష్ణ, విద్యాసాగర్ రెడ్డి, బ్లడ్ బ్యాంక్ ఫౌండర్ డాక్టర్ రజనీకర్ రెడ్డి, ఏనుగందుల ఉదయ్, యాసిన్, శాజీబ్, ఇర్ఫాన్, అజహర్, సమీయొద్దీన్, ఇక్కు, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ప్రసాద్, ఐకెపి కార్యాలయంలో ఏపిఎం శంకర్, రైతు వేదికలో వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ రాజు, పోలీస్ స్టేషన్లో ఎస్సై అనిల్, విద్యుత్ కార్యాలయంలో ఏఈ సతీష్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ మధు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాజన్న, ఎస్సీ హాస్టల్లో వార్డెన్ పెద్దలు, బీసీ హాస్టల్లో వార్డెన్ నరేందర్, ఆరోగ్య ప్రాథమిక కేంద్రంలో వైద్యాధికారి అనిల్, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ బద్దం గోపి, యమాపూర్ తిమ్మాపూర్ సింగిల్ విండో కార్యాలయాల్లో చైర్మన్లు బాస శ్రావణ్, అంకతి రాజన్న, గ్రామాలలో పంచాయతీ ప్రత్యేక అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం మార్కెట్ కమిటీ యార్డులో విద్యార్థులకు బుక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**



మహిళా సంఘాల సభ్యులు సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణంలోని పదవ వార్డు లో మహిళా సమైక్య సంఘ భవనాన్ని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మున్సిపల్ చైర్మన్ రానవేణి సుజాత సత్యనారాయణ తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 10 వ వార్డు మహిళా సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ.. తమకు సంఘ భవనం కేటాయించినందుకు, దీనికి కృషి చేసిన వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే తో పాటు, నాయకులకు సన్మానం చేశారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**మల్లాపూర్, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమంలో ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన డప్పు వేసుకొని ఫిబ్రవరి 7న హైదరాబాద్ తరలి రావాలని ఓబులాపూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ కుల సంఘాల నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మారంపెల్లి శ్రీధర్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మారంపెల్లి శ్రీధర్, ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు మొర్రాడ్ రాజశేఖర్, ఓబులాపూర్ కుల సంఘం పెద్ద మనుషులు కోరుట్ల రమేష్, బిడుదుల అంజి, గుడిసె రవి, కోరుట్ల భాను ప్రకాష్, కోరుట్ల రాకేష్, బద్దెన రాజం ,బద్దెన చిన్న సాయన్న, కోరుట్ల పోచయ్యలు పాల్గొన్నారు



## విధి నిర్వహణలో అంకితభావంతో పని చేయాలి

**-సీఐ నిరంజన్ రెడ్డి**

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:**




పోలీసులు విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తే గుర్తింపు వస్తుందని మెట్పల్లి సీఐ నిరంజన్ రెడ్డి అన్నారు.ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపికైన సీఐని ఆదివారం ఎస్ఐ కిరణ్ కుమార్‌తో పాటు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి సీఐతో సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం సీఐ నిరంజన్ రెడ్డి ఆయన మాట్లాడుతూ.. మెడల్ దక్కడంతో తన విధి నిర్వహణలో బాధ్యతను మరింత పెంచిందన్నారు. ఎస్ఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. విధి నిర్వాహణలో సీఐ నిరంజన్ రెడ్డి తమకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.

## ప్రశంసాపత్రం అందుకున్న వైద్యాధికారి

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**

పట్టణంలోని సాయిరాంనగర్ కాలనీలోని ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి గా విధులు నిర్వహిస్తున్న ఎలాల వాణిఅంజిత్ రెడ్డికి ఆదివారం కలెక్టర్ సత్యప్రసాద్ ప్రశంసాపత్రం అందచేశారు. వైద్య విధుల్లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను కలెక్టర్ సత్య ప్రసాద్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా జగిత్యాల లో గణతంత్ర వేడుకలలో ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా వైద్యాధికారిని పలువురు అభినందించారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.

**మున్సిపల్ కార్యాలయంలో...**

పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లావణ్య, టేస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్, కౌన్సిలర్లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా గ్రంథాలయంలో..**

జిల్లా గ్రంథాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని పాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. గాంధీ చౌక్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు పట్టణంలోని గాంధీ చౌక్ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మున్సిపల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ జిందాం కల, మున్సిపల్ కమిషనర్ లావణ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచి శ్రీనివాస్ పూలమాల వేశారు. అనంతరం జాతీయ జెండాను మున్సిపల్ చైర్ పర్సన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు



మున్సిపల్ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు ప్రెస్ క్లబ్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు సిరిసిల్ల పట్టణ ప్రెస్ క్లబ్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల జయంత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, మహేందర్, రాజ లక్ష్మణ్, టివి నారాయణ, కిషన్, పరశురాములు, దయానంద్, బాబు, శిరీష, విశ్వనాథం పాల్గొన్నారు




## జిల్లా పోలీస్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



జిల్లా పోలీస్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, మురళి కృష్ణ, ఆర్.ఐ లు రమేష్, మధుకర్, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్.ఐ లు,ఆర్.ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు. 17వ బెటాలియంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ 17 బెటాలియంలో గణతం త్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా 17వ పోలీస్ బెటాలియన్ బెటాలియన్ కమాండెంట్ గంగారాం జాతీయ జెండా ఎగురవేసి పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీనివాస్(ఏ ఆర్ ఎస్ ఐ 101), శ్యాంరావు (ఏ ఆర్ ఎస్ ఐ79), రాంసింగ్ (ఏ ఆర్ ఎస్ ఐ104), అనుదు సింగ్ (ఏ ఆర్ ఎస్ ఐ 105)గారికి ఉత్కృష్ట సేవా పథకాలను కమాండెంట్ అలంకరించారు . ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్.ఐ. శ్రీధర్ , ఆర్.ఎస్.ఐ. స్వామి రంగయ్య పి.రమేష్ ( ఏ ఆర్ ఎస్ ఐ725) జె.ప్రవీణ్ (హెచ్ సి 370) దినకరన్ (పిసి 906) కలెక్టరు సందీప్ కుమార్ ఝ ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రాందాస్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.ప్రమీల , అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేసిన బానోత్ కల్పన

వీర్నపల్లి, ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు 76 వ గణతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు శాంతి నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బానోత్ కల్పన విద్యార్థులకు సిల్డ్ లు మేమోంటోలు బహుమతులు అందించారు తర్వాత శాంతి నగర్ గ్రామానికి చెందిన జాతీయ స్థాయి కబడ్డీ క్రీడాకారిణి గైక్కెట్టి పావని పటేల్ ను శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బానోత్ కల్పన మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థులు చిన్న తరగతుల నుండే చదువుతో పాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు ఈ గణతంత్ర దినోత్సవం రోజు పాఠశాల విద్యార్థులకు కు బహుమతులు అందించి పంపిణీ చేయడం తన జీవితంలో మరచిపోలేని అనుభూతి అని అన్నారు కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డా,, అశోక్, పాఠశాల చైర్మన్ మల్లారపు నర్సవ్వ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిబ్బంది ఉన్నారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త;



76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారము గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండలంలోని పలు గ్రామాలలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛంద సంస్థలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ లగిశెట్టి భూపతి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అనుముల రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శ్రీకాంత్, సింగిల్ విండో మరియు అంబేద్కర్ ఎదుట నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, స్థానిక గాంధీ విగ్రహం, మేజర్ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి లక్ష్మణ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, సెస్ కార్యాలయంలో డైరెక్టర్ గౌరి నేని నారాయణరావు, కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యాలయాలలో అధ్యక్షులు హమీద్, పాపగారి వెంకటస్వామి గౌడ్ లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రభుత్వ పాఠశాలలు స్వచ్ఛంద సంస్థలను జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గణతంత్ర వేడుకలు పురస్కరించుకొని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు వేసిన జాతీయ నాయకుల వేషధారణ సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

## ఎవరికి ఎవరు దానం ఇవ్వడం లేదు

**- సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:




ఇందిరమ్మ ఇండ్లపై ఇందిరా గాంధీ బొమ్మ, రేషన్ కార్డులపై మోడీ బొమ్మ లేకుంటే కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వమనడం హాస్య పదమని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి అన్నారు. ఆదివారం ప్రెస్ క్లబ్లో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎవరికి ఎవరు దానం ఇవ్వడం లేదని తెలంగాణకు నిధులు ఇచ్చే బాధ్యత కేంద్ర ప్రభుత్వాన్ని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం పనుల రూపంలో కోట్ల రూపాయలను చెల్లించడం జరుగుతుందన్నారు. మోడీ తెలంగాణకు ప్రధానమంత్రి కాకపోతే తెలంగాణకు బండి సంజయ్ ఎంపీ కాడని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పార్లమెంటు నిర్ణయాలకు కట్టుబడి ఉండడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై ఇందిరాగాంధీ ఫోటో రేషన్ కార్డులపై మోడీ ఫోటో లేకుంటే నీవిలు ఇవ్వడం అనేది రాజకీయ కక్షపూరితమని అన్నారు. గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రేషన్ కార్డులు డబల్ బెడ్ రూములు ఇవ్వకుంటే ప్రశ్నించలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను అమలు అమలు చేస్తే రాజకీయంగా ఎదగడం ఓర్వలేకే ఇలాంటి మాటలు మాట్లాడడం తల వంచుకోవడం అన్నారు . ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, తంగలపల్లి మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ , సీనియర్ నాయకులు నరసయ్య, మహిళా జిల్లా అధ్యక్షురాలు వనిత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప , నాయకులు బైరినేని రాము, మునిగే రాజు, భాను, గోనె ఎల్లప్ప, లక్ష్మీనారాయణ, గొప్ప దేవయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## వీర్నపల్లి మండల స్థాయి ఫ్రీడమ్ ఫైటర్ క్రికెట్ టోర్నమెంట్విజేత కింగ్స్ II వీర్నపల్లి జట్టు

వీర్నపల్లి ప్రభాత వార్త:



76 గణతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని వీర్నపల్లి మండల మండల కేంద్రంలో ఆదివారం రోజు మండల స్థాయి ఫ్రీడమ్ ఫైటర్ క్రికెట్ టోర్నమెంట్లో విజేత గా కింగ్స్ 11 వీర్నపల్లి మొదటి స్థానంలో నిలవగా ద్వితీయ స్థానంలో ఫ్రీడమ్ ఫైటర్స్ వీర్నపల్లి టీమ్లకు మండల సెస్ డైరెక్టర్ మడుగుల మల్లేశం, మాజీ జెడ్పిటిసి గుగులోతు కళావతి సురేష్ నాయక్, వీర్నపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పాటి దినకర్, మాజీ ఎంపీటీసీ మల్లార అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగుల కాంతయ్య, మండల ప్రజాప్రతినిధులు స్థానిక ఎస్సై ఎల్లా గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొని క్రీడాకారులకు బహుమతుల ప్రదానం చేయడం జరిగింది కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సామల్ల సతీష్, దార్ల తిరుపతి, క్రీడాకారులు సతీష్, నరేష్ క్రీడాకారులు ఉన్నారు

## కాంగ్రెస్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:
రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు, అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ , పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు కాముని వనిత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప, మడుపు శ్రీదేవి, చందన, మాజీ పట్టణ అధ్యక్షుడు పార్లమెంటు కన్వీనర్ సంగీతం శ్రీనివాస్, ఆకునూరి బాలరాజు, గజ్జెల్లి సాగర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:
76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల నృత్యాలు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ , జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ బహుమతులు అందజేశారు.



# సహకార సంఘాల్లో భారీ అవినీతి విచారణ జరుగుతుండగా హైకోర్టుకు వెళ్లడం ఎందుకు?

**ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



సహకార సంఘాల్లో అవినీతి జరిగిందని విచారణ చేపడుతుండగా సొసైటి లెక్కల సమాచారం తెలుపకుండానే హైకోర్టును ఎందుకు ఆశ్రయించాలో తెలపాలని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల అతిథి గృహంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూటిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో వ్యర్చాల జిల్లాలోని సహకార సంఘాలలో ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా డబ్బులు వాడుకున్నారని అంతే కాకుండా డబ్బులను ఎక్కడ ఖర్చు పెట్టారు ప్రభుత్వం నిబంధనల మేరకు ఏం డి రికార్డులు నమోదు చేయలేదని పేర్కొన్నారు..అప్పుడు ఒక మంత్రి హోదాలో ఉండి రొల్లవాగు ప్రాజెక్ట్ కి ఫారెస్ట్ క్లియరెన్స్ ఎందుకు తీసుకురాల కపోయారు ఎందుకని పేర్కొన్నారురాష్ట్ర ప్రజానీకానికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం,ధర్మపురి నియోజకవర్గంలో ధర్మపురి మండలం కమలపూర్,వెల్గటూర్ మండలం చేగ్యం,ఎండపెల్లి మండలం రాజరం పల్లి,గొల్లపల్లి మండలం అబ్బాపూర్, పెగడపెల్లి మండలం ల్యాగల మర్రి గ్రామాల్లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రారంభం చేయడం జరుగుతుంది.ఈ సంధర్భంగా ధర్మపురి నియోజకవర్గ ప్రజల పక్షణ సిఎం రేవంత్ రెడ్డి కి,రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తు న్నాము.సహకార సొసైటిల నుండి రైతుల వారి అవసరానికి లోన్లు తీసుకొని వాటిని సాగుకు మరియు ఇతరత్రా అవసరాలకు వినియోగించడం జరుగుతుంది...గత 10 సంవత్సరాల్లో నియోజక వర్గంలోనీ ధర్మపురి,పెగడపెల్లి,గొల్లపెల్లి సొసైటీలను బిఆర్ఎస్ పాలకులు,పార్టీ సొసైటి చైర్మన్లు మొత్తం నిర్వీర్యం చేయడం జరిగిందని పేర్కొన్నారు .. సొసైటిలలో గత 10 సంవత్సరాల్లో రైతుల డబ్బు ఎంత,ఎంత డ్రా చేశారు,ఎందుకు డ్రా చేశారు వాటి లెక్కలు ఏమిటి అని విచారణ జరపాలని 2.09.2024 నాడు సంబంధిత ప్రిన్సిపల్ సెక్రటరీ నీ కలిసి రిప్రసంటేషన్ ఇవ్వడం జరిగింద నీ పేర్కొన్నారు..దాని పైన హైదరాబాద్ నుండి విచారణ కమిటీ వచ్చి 10.09.2024 నుండి 23.09.2024 వరకు సొసైటిలపై విచారణ జరిపి నివేదికను తయారు చేయడం జరిగిందనీ..అట్టి నివేదికను 25.09.2024 ప్రిన్సిపల్ సెక్రటరీ కి అందించాల్సి ఉండగా 24.09.2024 తేదిన బి.ఆర్.ఎస్ పార్టీ సొసైటి వారు మాపైన అన్యాయంగా విచారణ జరిపారు అంటూ హైకోర్టును ఆశ్రయించడం సరికాదని పేర్కొన్నారుఒక శాసన సభ్యుడిగా ప్రజా ప్రతినిధిగా రైతుల డబ్బులు ఎంత వచ్చాయి,ఎందుకు డ్రా చేశారు,ఎంత డ్రా చేశారు అని మాత్రమే అడగటం జరిగింది.దీని పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాపై కక్ష సాధింపు చర్యలు అని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు.గుమ్మడికాయ దొంగ ఎవరు అంటే భుజాలు తడుముకున్నట్లు సొసైటి లెక్కల సమాచారం అడిగితే హై కోర్టును ఎందుకు ఆశ్రయించారో సమాధానం చెప్పాలి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ గొల్లపల్లి మండల అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, చైర్మన్ భీమ సంతోష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అర్హత ఉన్న వారికి పథకాలు అందుతాయి

**జడ్పీ సీఈవో నరేందర్**

**ఓదెల ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా మండలానికి ఒక గ్రామంలో జనవరి 26 న ప్రజా పాలన నాలుగు పథకాల అమల్లో భాగంగా ఓదెల మండలంలోని శానగొన్డ గ్రామంలో ఏర్పాటు చేయగా మండల ప్రత్యేక అధికారి జడ్పీ సీఈవో నరేందర్ నాలుగు పథకాల ప్రారంభోత్సవం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం విన్న తర్వాత శానగొన్డ గ్రామ సభల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం ఎంపిక చేయబడిన లబ్ధిదారులు రైతు భరోసా 620 మందికి, ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా 40కి మంది, రేషన్ కార్డులు 51, కుటుంబ సభ్యుల పిల్లల నమోదు కు సంబంధించినవి 19, ఇందిరమ్మ ఇండ్లు 232 గాను 201 మందికి ప్రొసీడింగ్ కాపీలు అందజేసినారు నాలుగు పథకాల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేసినారు ఈ సందర్భంగా జెడ్పి సీఈవో నరేందర్ మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారులకు ఈ పథకాలు ఇవ్వాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ సంకల్పంతో ఉన్నారని నియమ నిబంధనల ప్రకారం ఉన్న ప్రతి ఒక్క లబ్ధి లబ్ధిదారునికి ఈ పథకాలు అందేలా చూడాలని అదేవిధంగా దరఖాస్తులు చేసుకోలేని వారు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణలో ఇవ్వాలని వారి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఉన్నవారికి లబ్ధి చేకూర్తుందని వారన్నారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి యాకన్న ఎంపీడీవో జీ తిరుపతి ఏవో భాస్కర్ ఎస్ఐ డి రమేష్ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీఓ షబ్బీర్ పాషా ఏపీవో రమేష్ సింగిల్ విండో డైరెక్టర్లు బొంగోని శ్రీనివాస్ గౌడ్ కొట్టే దేవేందర్ అంబాల కొమురయ్య పడాల రాజు కట్కూరి సమ్మిరెడ్డి రెడ్డి రజనీకాంత్ ఏఈవోలు గ్రామపంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వృద్దుల్లో మనోధైర్యంకు అవగాహన సదస్సులు

**సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**

**46 మంది విశిష్ట సీనియర్ సిటీజేన్లకు సన్మానాలు.**

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :**

వృద్దుల్లో మనోనిబ్బరం కల్గించేందుకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.ఆదివారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో గణ తంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు.హరి ఆశోక్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం సీనియర్ సిటీజేన్స్ జిల్లా కార్యాలయంలో వృద్దుల్లో ఆత్మహత్యల నివారణపిల్లల బాధ్యత అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించి వారికి పలు సమస్యల్లో మనో నిబ్బరంకు అవగాహన కల్పించారు.కని పెంచిన వృద్ధ తల్లిదండ్రులను పోషించక,ఇండ్ల నుంచి వెళ్ల గొట్టడం,వృద్దుల సంరక్షణ గృహాల్లో,అనాధ శరణాలయాల్లో నెట్టివేయడంతో తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహా రావు ఆధ్వర్యంలో తీసుకున్న నిర్ణయం మేరకు వాటి నివారణకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్మావహిస్తున్నట్లు తెలిపారు. .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు పి.హన్మంత రెడ్డి,ఎం.డి. యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్ రావు,ప్రతినిధులు ఇంద్రయ్య,రాజ్ గోపాల్ చారి,కండ్లే గంగాధర్, వెంకటాద్రి, దుబ్బేశం,ఎం.డి.ఇక్బాల్,యాకూబ్ హుస్సేన్,మధు సూదన్ రావు,కుంటాల కిషన్,మారుతి రావు,నారాయణ,రజాక్,కరుణ,విజయ లక్ష్మి,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో స్వరూప, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారిని పి జ్యోతి, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై సందీప్, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ బి లావణ్య, అటవీశాఖ కార్యాలయంలో అధికారి గులాం మొయినుద్దీన్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు చిలివేరి నారాయణ గౌడ్, భాజపా పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు బండ నరసింహారెడ్డి, వివిధ పార్టీ కార్యాలయాల్లో పార్టీల అధ్యక్షులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వేణు, గ్రామపంచాయతీ ఆవరణలో కార్యదర్శి అదేవిధంగా ఆయా కుల సంఘాలలో కుల సంఘాల పెద్దలు, మండలంలోని వివిధ గ్రామాల్లో పంచాయతీల ఆవరణలో కార్యదర్శిలు మువ్వన్నెల జెండా ఎగురవేసి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి భారత దేశ ఔన్నత్యాన్ని కొనియాడుతూ 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి జెండా పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.

## పశు వైద్య పశుసంవర్ధక శాఖ స్టాల్ సందర్శించిన జిల్లా కలెక్టర్

**జగిత్యాల రూరల్ ప్రభాత వార్త**

జగిత్యాల జిల్లా 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం జగిత్యాల పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పశు వైద్య పశుసంవర్ధక శాఖ వివిధ రకాల వ్యాక్సిన్ నిల్వ ఉంచిన స్టాల్ ను జిల్లా కలెక్టర్ సత్య ప్రకాష్ సందర్శించారు అనంతరం పశువుల యందు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కుక్కల లో ఉపయోగించే యాంటీ రేబిస్ వ్యాక్సిన్ యొక్క వివరాలను తెలుసుకున్నారు అన్ని వ్యాక్సిలు అందుబాటులో ఉన్నాయా లేదా అని అడిగారు ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ ఎల్ మనోహర్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ హిమజ ఇతర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ పశు వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సన్ షైన్ స్కూల్ లో గణతంత్ర దినోత్సవం వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**

మండలంలోని పెగడపల్లి లో గల సన్‌షైన్ స్కూల్ లో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సయ్యద్ నసీర్ ఆరెల్లి సుజాత రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ సయ్యద్ నసీర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థులకు దేశభక్తి గురించి సందేశం అందించారు. గణతంత్ర దినోత్సవం అనేది మన రాజ్యాంగానికి గల గౌరవానికి సంకేతం. మన సమాజాన్ని ముందుకు నడిపించే నైతిక విలువలను యువతలో పెంపొందించాలి" అని తెలిపారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వక్తలు గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించి, భారత రాజ్యాంగానికి గల గౌరవాన్ని ఎత్తి చూపారు.భారతీయులందరూ కులమత బేధాలు లేకుండా కలిసిమెలిసి జీవించాలని కోరుకున్నారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో ఆట పోటీలలో గెలుపు పొందిన విద్యార్థులను బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో దేశసేవ భావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. ఈ కార్యక్రమంలో నిహారిక ,నరేష్ మమత, అంజుం, జెస్సి , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు , శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఎస్సై

**సుల్తానాబాద్ ప్రభాతవార్త:**



విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష, డిసీపీ చేతన చేతుల మీదుగా సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సుల్తానాబాద్ ఎస్సైగా శ్రావణ్ కుమార్ బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తూ, గ్రామాల్లో యువత చెడు మార్గంలో వెళ్లకుండా గంజాయి , మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తూ , ప్రభుత్వ కాలేజీ, కళాశాలలోని విద్యార్థులకు సైబర్ నేరాలపై, ర్యాగింగ్, తదితర వాటిపై ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం, దొంగతనాలను అరికట్టడంలో ఎస్సై తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. ఎస్ఐ చేసిన సేవలను గుర్తించి ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవం లో భాగంగా పెద్దపెల్లి జిల్లా కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్, డిసిపి చేతులమీదుగా ఎస్సై శ్రావణ్ కుమార్ ప్రశంసా పత్రం అందుకోవడం పై స్వచ్ఛంద సంస్థలు ,యువత, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా 76 వ గణతంత్ర వేడుకలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణంలో ఆదివారం 76 గణతంత్ర వేదికలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ చిరంజీవి, పట్టణంలోని ఇందిరా భవన్లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తాసిల్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో అధ్యక్షులు కొమటాల శ్రీనివాస్, డిగ్రీ ఇంటర్ కళాశాలలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేటు కుల సంఘాల ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

76 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పాలనాధికారి బి. సత్య ప్రసాద్ తన క్యాంప్ ఆఫీస్ లో జాతీయ పతాకని ఆవిష్కరించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయంలో సముదాయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ,అదనపు కలెక్టర్లు బి, ఎస్ లత, గౌతమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ హన్మంతరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు.

### .ముంజంపల్లిలో ప్రతిష్టాత్మక నాలుగు పథకాల అమలుకు శ్రీకారం..

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి, కలెక్టర్ పమేల సత్పతి..

మానకొండూర్, ప్రభాతవార్త:

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ముంజంపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాల అమలుకు జిల్లా కలెక్టర్ పమేల సత్పతి తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చేపట్టారు. ఈ సందర్భంగా మానకొండూరు శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశయాలను నిలబెట్టే సంకల్పంతో పని చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం అన్నారు. ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే సంక్షేమమే మా లక్ష్యం అన్నారు. గత పాలకులు పేదల అవసరాలను పట్టించుకోక, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల జీవితాలలో గుణాత్మక మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తోందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతుల కోసం రుణమాఫీ, పేదల ఆరోగ్యానికి రూ.10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ వంటి పథకాలను అమలు చేశామని తెలిపారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి. ఎవరైనా జాబితాలో పేరు లేకుంటే వెంటనే దరఖాస్తు చేయండి. అర్హులైనవారిని జాబితాలో చేర్చేందుకు ప్రతి చర్య తీసుకుంటాం. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుంది అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముందుండి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలిసిందిగా కోరారు. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా ఈ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా కొత్త రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేదు? డబ్బా ఇండ్లంటూ ఎగతాళి చేసిన పాలకులు తాము హామీ ఇచ్చిన"డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎందుకు కట్టలేదు?" అని సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ, ఆరోగ్యశ్రీ పథకాన్ని పునరుద్ధరించినట్లు ఎమ్మెల్యే వివరించారు. పాత ఆరోగ్యశ్రీ పథకంలో ఉన్న రూ.5 లక్షల పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం. ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం పొందే వారి కోసం ఎల్ఓసీ అందజేసి ఆ కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. మానకొండూరు మండలంలో మూడు కోట్ల రూపాయలకు పైగా ఎల్ఓసిని అందజేసినట్లు తెలిపారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాలను నమ్మవద్దని ప్రజలను ఎమ్మెల్యే కోరారు. కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమానికి పునాది. ప్రతిపక్షాలు చేసే ఆరోపణలు, అసత్య ప్రచారాల ద్వారా ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయి. సంక్షేమ పథకాలు అందించడంలో ఎటువంటి లోపాలు లేకుండా చూస్తాం. అర్హులందరికీ ఇంటికి చేరువ చేసే విధంగా పథకాలను అమలు చేస్తాం. ముంజంపల్లిలో ప్రారంభమైన ఈ నాలుగు పథకాలు నియోజకవర్గ అభివృద్ధికి ఆర్థిక వనరులను పెంచుతాయి" అని ఎమ్మెల్యే తెలిపారు. ముందుగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ పమేలసత్పత్తికి మండల అధ్యక్షులు రవీంద్ర చారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు గజమాలతో ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, డీఆర్డీఏ పీడీ శ్రీధర్, మార్కెట్ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీంద్ర చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు కొండ్ర సురేష్, కనకం అశోక్, ముక్కెర సతీష్, ఇర్ఫాన్, ముంజంపల్లి గ్రామ శాఖ నాయకులు శ్రీనివాస్ గౌడ్,...... ఎమ్మార్వో రాజేశ్వరి, ఎంపీడీవో వరలక్ష్మి, ఎంపీవో కిరణ్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.




## మండలంలో తొలుత గునుకులపల్లెకే నాలుగు పథకాలు

### సభలో లబ్ధిదారులకు పత్రాలు అందజేత

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలోని గునుకులపల్లెలో ఆదివారం రోజున గ్రామపంచాయతీ ఆవరణంలో ప్రభుత్వం అందించే నాలుగు సంక్షేమ పథకాలకు సంబందించిన పత్రాలను అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయ్ ల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకావాల్సి ఉండగా, చివరి నిమిషంలో వారు రాకపోవడంతో అధికారులు ఈ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, వితంతులు, భూమిలేని నిరుపేదలు, కూలీలకు ముఖ్యంగా ఈ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. స్వంత ఇల్లులేని వారు కిరాయికి ఉంటున్నవారికి కూడా ఇందిరమ్మ ఇల్లు పథకం వర్తిస్తుందన్నారు. అర్హులైన వారు పథకాల కోసం సంబంధిత అధికారులకు దరఖాస్తు చేయాలని సూచించారు. రెవెన్యూ శాఖ అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామం లో తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని తెలిపారు. అనంతరం హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ చిగురుమామిడి మండల అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. ఆయన నాయకత్వంలో గ్రామాలు అభివృద్ధి పథంలో కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పేదవారి సంక్షేమం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయితీగా ఏర్పడిన గునుకులపల్లెకు ఇప్పటివరకు పూర్తిస్థాయి ప్రభుత్వ ఉద్యోగులు కేటాయించబడలేదన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని వసతులు కల్పించాలని కోరారు. గ్రామస్తుల సమస్యలపై స్పందించిన అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మీరు చెప్పిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గునుకుల పల్లెను ఎంపిక చేసిన సందర్భంగా గ్రామస్తులు మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాస మధుసూదన్, ఆర్డీవో కే మహేశ్వర్, మండల ప్రత్యేక అధికారి వేణుగోపాలరావు, తహశీల్దార్ ముద్దసాని రమేష్, మండల వ్యవసాయ అధికారి రాజుల నాయుడు, ఎంపీవో రాజశేఖర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




## బాల్య మిత్రునికి రూ. 10 వేలు ఆర్థిక సహాయం..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన ఊరడి ఎల్లయ్య ఈనెల 17న రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మానకొండూర్ ప్రభుత్వ హైస్కూల్లో 1990 91 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థి ఊరడి ఎల్లయ్య మృతి చెందగా భార్య ఊరడి రేణుకకు తన తోటి బాల్యమిత్రులు రూ.10 వేలు రూపాయల ఆర్థిక సహాయం అందజేసి, అండగా మేమున్నామంటూ ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గసిగంటి మల్లికార్జున్, గుడిపాటి రమణారెడ్డి, రామిడి చుక్కయ్య, నెల్లి రవి, వనం కృష్ణమూర్తి, గర్రెపల్లి సతీష్, వైద మల్లయ్య, దాసరి భూమేష్, కొండ్ర సుధాకర్, బొడ్డు ఆంజనేయులు పాల్గొన్నారు



కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ఆధునిక సమాజంలో రక్తదానం ప్రాముఖ్యతని తెలియజేసి ఉద్దేశంతో అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ,పీజీ కళాశాలలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా రక్తదాన శిబిరాన్ని అల్ఫోర్స్ లియో క్లబ్ ,ఆల్ఫోర్స్ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ రక్తదాన




శిబిరానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. కరీంనగర్ ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సమాజ సేవలో ముందుండే ఆల్ఫోర్స్ మహిళ డిగ్రీ,పీజీ కళాశాల అభ్యుదయానికి ఇది మరో మంచి అడుగని నరేందర్ రెడ్డి ప్రశంసించారు.. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడం వీలు కాదు అందుకే రక్త నిల్వలు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడతాయన్నారు. దేశానికి ఏదైనా చేయడం అంటే ఒక్కరికి అయినా రక్త దానం చేయడం అని ఉద్బోధించారు. మహిళలు చేయలేని పని ఏది కూడా లేదన్నారు. ఉదాహరణ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు చేస్తున్న ఈ రక్తదానం అని అభినందించారు. కళాశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక యువత ఫ్యాషన్ పేరిట టాటూస్ (పచ్చ బొట్లు) పేరిట వింత వింతపోకడలతో ప్రవర్తిస్తున్న తీరు రక్తదానం సమయంలో ఎంత ఇబ్బంది పాలు చేస్తుందో వివరించారు. రక్తదానం,ప్రాణదానం అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటూ ఆరోగ్యకరమైన అలవాట్లను పాటిస్తూ ఆడ, మగ అనే భేదం లేకుండా రక్తదానాన్ని చేయగలగాలని సూచనలు చేశారు. ఈ శిబిరంలో వాలంటీర్లు, అధ్యాపకులు, కాలనీ వాసులు 50 మంది రక్త దానం చేశారు. ఈ సందర్భంగా గా లియో క్లబ్ సభ్యులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులని అలరించాయి. రక్తదాన శిబిరంలో కళాశాల ప్రిన్సిపాల్, గోలి, శ్రీనివాస్ గారు, వైస్ ప్రిన్సిపాల్స్, యన్.ఎస్. ఎస్. ప్రోగ్రామ్ అధికారులు, బి. అనిల్, యన్. రజిత, అధ్యాపక బృందం, లియో క్లబ్ ప్రతినిధులు, సూర్య నగర్ కాలనీవాసులు, విపార్క్ ఆటో స్టాండ్ యూనియన్ మెంబర్స్ తో పాటు కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## కాకతీయ స్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి, జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం విద్యార్థులందరికీ గణతంత్ర దినోత్సవం గురించి వివరించారు. ఈ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అర్చన, డైరెక్టర్ దశరథం,తల్లిదండ్రులు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# జమ్మికుంటలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట గాంధీ చౌరస్తాలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు, జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎండి,



ఆయాజ్, మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమేష్ బాబు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భీమేష్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ డాక్టర్ పారుపల్లి శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్, మల్లేశం, జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ లో పట్టణ సిఐ వరగంటి రవి, రూరల్ పోలీస్ స్టేషన్ లో రూరల్ సిఐ కిషోర్, జమ్మికుంట వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘంలో పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ హేమలత, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, పలు ప్రభుత్వ ప్రైవేటు విద్యాలయాలలో ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలగాని రాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్, గ్రామాల్లోని గ్రామ పంచాయితీ కార్యాలయాలలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# టిపిటిఎల్ఏ అధ్యక్షుడి గా రహమాన్ భారీ విజయం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్(టిపిటిఎల్ఏ) అధ్యక్షుడిగా రెహమాన్ ఘన విజయం సాధించారు. ఆదివారం జమ్మికుంట లోటస్ పాండ్ స్కూల్లో జరిగిన ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులు పోటీ పడగా



మొత్తం ఓట్లు 479కి గాను 433 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా ఇందులో రహమాన్ కి 233 ఓట్లు, స్వర్ణలతకి 102 ఓట్లు, జగన్ కి 85 ఓట్లు వచ్చాయి. మొహమ్మద్ రహమాన్ తమ సమీప అభ్యర్థి పైన 131 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు. ఈ ఎలక్షన్ కి ఎన్నికల అధికారి గా డాక్టర్ పుల్లూరి సంపత్ రావు , కొండ విజయ్, మక్క భాస్కర్, నల్ల శ్రీనివాస్ రెడ్డి, చింతం రాజేందర్, మేకల శ్రీనివాస్ యాదవ్ లు వ్యవహరించారు. ఎన్నికల్లో జమ్మికుంట పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న ప్రైవేటు ఉపాధ్యాయులు, లెక్చరర్ అందరూ పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గెలుపొందిన రహమాన్ ని కౌన్సిలర్ శ్రీపతి నరేష్, కార్మిక సంఘ నాయకుడు సామ్రాజ్యం లు అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా గెలుపొందిన రహమాన్ మాట్లాడుతూ నన్ను నమ్మి భారీ మెజారిటీతో గెలిపించిన నా టిపిటిఎల్ఏ కుటుంబ సభ్యులందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని, సంఘ అభివృద్ధి కోసం, సభ్యుల సంక్షేమం కోసం పనిచేస్తానని అన్నారు.

# జమ్మికుంట మడిపల్లి రైల్వే గేటు తాత్కాలికంగా మూసివేత

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మడిపల్లిల మధ్య అనుసంధానించే రహదారిపై 332/1719 వద్ద లెవెల్ క్రాసింగ్ నంబర్ 20ఈ వద్ద పలు మరమ్మత్తు పనుల నిమిత్తం తేదీ 27.01.2025 నుండి 30.01.2025 వరకు మూసి వేయబడునని ఎస్ఎస్ఇ పీవే కాజీపేట్ నార్త్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దారి గుండా వెళ్లేవారు ప్రత్యామ్నాయ మార్గం ఎంచుకోవాలని వారు సూచించారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని 26 గ్రామాల్లో ఆదివారం 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జి. శ్రీనివాస్,



ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ఎం. శ్రీధర్, విద్యాధికారి కార్యాలయంలో శోభరాణి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కె. రాజి రెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ తోట తిరుపతి, సింగిల్ విండో లో చైర్మన్ మావురపు భాస్కర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వరుణ, ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయితీల్లో కార్యదర్శులు త్రివర్ణ పతకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ నిజామోద్దీన్, ఎంపిఓ సురేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**-- ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో....**

వీణవంక మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలోని వాసవి క్లబ్ సొసైటీలో అధ్యక్షుడు రామిడి శ్రీధర్ తన సంఘ నేతలతో కలిసి ఆదివారం త్రివర్ణ పతాకం ను ఎగురవేశారు.

**-- గ్రామస్తులను ఆకట్టుకొన్న విద్యార్థుల ప్రదర్శన...**

వీణవంక మండల కేంద్రంలోని ఇంగ్లీష్ మీడియం కేరళ స్కూల్ లో కరస్పాండెంట్ మనోజ్ జెండా ఎగురేశారు. అనంతరం ఆ పాఠశాల విద్యార్థులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని బస్ స్టాండ్ లో ప్రదర్శించిన ప్రదర్శన గ్రామస్తులను ఎంతగానో అలరించింది.

# అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందుతాయి

**-- నిరంతర ప్రక్రియ**

**-- ప్రత్యేక అధికారి**

**వీణవంక, ప్రభాత వార్త:**

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలైనా రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు అందుతాయని, ఇది నిరంతర ప్రక్రియ అని, మిగిలిన అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని మండల ప్రత్యేకాధికారి డి. కొమురయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలను ఇచ్చిన హామీ మేరకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం పైలట్ ప్రాజెక్ట్ క్రింద మండలంలోని శ్రీరాములపేట గ్రామాన్ని ఎంపిక చేయగా, ఆ గ్రామంలో మంజూరైన పథకాల పంపిణీకి ప్రత్యేక గ్రామ సభ ద్వారా రైతు భరోసా 405 మందికి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 33 మందికి, రేషన్ కార్డులు 52మందికి, ఇందిరమ్మ ఇండ్లు 138 మందికి మంజూరు కాగా వేదిక వద్ద మంజూరు పత్రాలను ప్రత్యేకాధికారి, ఎంపిడిఓ శ్రీధర్, తహశీల్దార్ జి. శ్రీనివాస్, విండో చైర్మెన్ మావురపు భాస్కర్ రెడ్డి ల చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు.

**-- నిరంతర ప్రక్రియ.... కాంగ్రెస్ నేతలు.....**

రాష్ట్ర ప్రభుత్వం రైతులను, పేదలను ఆదుకోవాలని ప్రత్యేకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హులై ఉండి అందని వారు దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియ అని మాజీ పీసీసీ మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, సీనియర్ నాయకుడు ఎండి. సాహెబ్ హుస్సేన్ లు అన్నారు. దీనికి ముందు ముఖ్యమంత్రి హామీ ప్రకారం సంక్షేమ పథకాలను ప్రారంభించినందుకు కాంగ్రెస్ నేతలు హర్షిస్తు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు సునీల్, శ్రీపతి రెడ్డి, సతీష్, కుర్మిండ్ల తిరుపతి, మ్యాక వీరయ్య, మ్యాదగొని తిరుపతి, మందారపు నరేష్, కొండాల్ రెడ్డి, నారాయణ తో పాటు వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**-- మండల స్పెషల్ ఆఫీసర్ రామ్ రెడ్డి**

**కమలాపూర్, ప్రభాత వార్త:**

ఆరు గ్యారంటీలలో భాగంగా నాలుగు గ్యారెంటీలను ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాలను కమలాపూర్ మండలంలోని దేశరాజు పల్లి గ్రామంలో ఎంపీడీవో గుండె బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రామ్ రెడ్డి పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 645 మంది రైతులకు ఒక వెయ్యి 58 ఎకరాల భూమికి 63 లక్షల 50 వేల 697



రూపాయలను రైతు భరోసా పథకం కింద అందజేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద వ్యవసాయ భూమి లేని వారు ఉపాధి హామీ 100 రోజుల పనులలో 20 రోజులు పని చేసిన వారిని 35 మందిని గుర్తించి వారికి అర్హత పత్రాలను పంపిణీ చేస్తున్నామన్నారు. గ్రామంలో 127 మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు కార్డులను అందజేశామన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో ఇంటి స్థలము కలిగి ఉన్న 383 మందిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ను ఇవ్వడం జరుగుతుందన్నారు. పథకాలకు అర్హులై ఉండి లబ్ధిదారుల జాబితాలో పేరు రానివారు ఎవరైనా ఉంటే ఎంపీడీవో కార్యాలయంలో మరొకసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులకు పథకాలు అందేలా చూస్తామన్నారు. మండల ప్రజలు ఎవరు అధైర్య పడొద్దని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ తొటం ఝాన్సీ రాణి మాట్లాడుతూ నాలుగు పథకాల గురించి వివరిస్తూ పైలెట్ ప్రాజెక్టునా తీసుకున్న గ్రామాలలో మండలంలోని దేశరాజు పల్లి గ్రామం ఎంపిక అవడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను ఎవరు కూడా దుర్వినియోగం చేసుకోవద్దని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రం అప్పుల లో ఉన్న ప్పటికి పథకాలను ప్రజలకు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవి, డిప్యూటీ ఎమ్మార్వో శోభారాణి, మండల వ్యవసాయ అధికారి రాజు కుమార్, ఏపీఓ రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశిని అయిలయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని రమేష్ గౌడ్, చరణ్ పటేల్, వంశీధర్ రావు, పాల్గొన్నారు.

# కమలాపూర్ మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో, అలాగే వివిధ రాజకీయ పార్టీలు, పలు ప్రజా సంఘాల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం గురించి పలువురు వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కమలాపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో బాబు, మండల తహశీల్దార్ కార్యాలయం నందు డిప్యూటీ తహశీల్దార్ శోభారాణి, పోలీస్ స్టేషన్ నందు సిఐ హరికృష్ణ, మండల విద్యాశాఖ కార్యాలయం నందు ఎంఈఓ రామ్ కిషన్ రాజు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. కమలాపూర్ మార్కెట్ యందు మార్కెట్ కమిటీ చైర్మన్ తొటం ఝాన్సీ రాణి రవీందర్, గూడూరు గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామ కార్యదర్శి స్వప్న ప్రియ, కమలాపూర్ గ్రామపంచాయతీ నందు కార్యదర్శి, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో, ఆయా గ్రామ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు నిర్వహించిన క్రీడల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కానిపర్తి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో జనవరి 26ని పురస్కరించుకొని స్నేహ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థి విద్యార్థినిలకు ఆటల పోటీలు జరిపి అందరి విద్యార్థి విద్యార్థినిలకు స్నేహ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి 5000 రూపాయలు విలువ గల ప్రైజులు పంపిణీ చేశారు.



# రాజ్యాంగ స్ఫూర్తితో ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నాం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.





రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో ఈరోజు మనం స్వేచ్ఛ, స్వాతంత్రాలతో అభివృద్ధి పథంలో నడుస్తూ ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ముందుగా పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. కమిషనరేట్ ఆవరణలో జమ్మి మొక్కను నాటారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రతి భారతీయుడి హృదయాల్లో ఈ రోజు ఒక ప్రత్యేకమైన దినమని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన అతిపెద్ద భారత రాజ్యాంగం స్వేచ్ఛ, ప్రజాస్వామ్య సౌభ్రాతృత్వం, దేశభక్తి ఆకాంక్షలను, న్యాయం, స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృ త్వ సూత్రాలకు సజీవ నిదర్శనమని అన్నారు. కులమత లింగ బేధాలు లేకుండా ప్రతి పౌరునికి సమాన హక్కులు, అవకాశాలు ఉండేలాగా సమాజాన్ని నిర్దేశించిన రోజు అన్నారు. ఎందరో త్యాగ ధనుల ఫలితం గణతంత్ర దినోత్సవం వచ్చిందని, వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలని, వారి త్యాగఫలం, ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా మనం ఈరోజు స్వేచ్ఛ స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. 2020 సంవత్సరంలో పోలీస్ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉత్క్రిష్ట సేవా పతకం పొందిన ఎసిపి చిలుకూరి వెంకటేశ్వర్లు, ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎల్.లక్ష్మీ నారాయణ, కానిస్టేబుల్ మంథని రాజేందర్, హోంగార్డులు ఎద్దునూరి రాధాకృష్ణ, ముద్దారపు గిరీష్ కుమార్, సప్తపది కిష్టయ్యలకు అతి ఉత్క్రిష్ట సేవా పతకం పొందిన హోంగార్డులు కనుకుంట్ల శివరాం, ఇటికల సమ్మయ్య, జూల ఓదెలు, కోత రాజేశం, మహమ్మద్ సాదిక్ అలీ, 2024 సంవత్సరంలో అతి ఉత్కృష్ట సేవా పతకం పొందిన ట్రాఫిక్ ఎస్ఐ వి.వెంకటేశ్వర్లు, ఎస్ఐ పెద్దపల్లి డి.రవీందర్రావు, అతి ఉత్కృష్ట సేవా పథకం పొందిన సిసిఆర్‌వి హెడ్ కానిస్టేబుల్ టి.శ్రీనివాస్ ఈ సందర్భంగా సిపి పతకాలు అందించి అభినందించారు.

## పెద్దపల్లి వార్త



## దేశ, రాష్ట్ర పురోభివృద్ధిలో తనదైన పాత్ర పోషిస్తున్న సింగరేణి

- సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య
- ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



దేశ, రాష్ట్ర పురోభివృద్ధిలో సింగరేణి తనదైన పాత్ర పోషిస్తున్నదని ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య అన్నారు. ఆర్జీ 2 ఏరియాలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిఎం బి.వెంకటయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మొదట జిఎం ఆఫీస్‌లో జిఎం బి.వెంకటయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సెక్యూరిటీ సిబ్బందిచే జిఎం గౌరవ వందనాన్ని స్వీకరించారు. అలాగే సేవా భవన్‌లో ఏరియా సేవా అధ్యక్షురాలు వనజా వెంకటయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. అలాగే అబ్దుల్ కలాం స్టేడియంలో నిర్వహించిన ప్రధాన వేడుకల్లో ఏరియా సెక్యూరిటీ సిబ్బంది, పాఠశాలల పిల్లలచే గౌరవ వందనం జిఎం స్వీకరించారు. అనంతరం ఉత్తమ సూపర్ వైజర్, ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ముందుగా 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, ఎందరో మహానుభావుల కృషి ఫలితంగా స్వతంత్ర ఫలాలను మనం అనుభవిస్తున్నామని జిఎం అన్నారు. సింగరేణిలో నూతన లక్ష్యాలను గమ్యాలను నిర్దేశించుకుంటూ వాటి సాధనకు చేపట్టిన పలు సంస్కరణల విధానాలు, నిరంతర పర్యవేక్షణ, అదేవిధంగా ఉత్పత్తి, నాణ్యత, రవాణా మొదలగు అన్ని అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ సంవత్సరం ఆర్జీ 2 ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం కోసం ప్రతీ ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, సిఎంఓఎఐ అధ్యక్షులు, ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఎస్ఓటూజిఎం ఎం.రాముడు, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, డిజిఎంలు సుజన్ మెహ్రా, ఎర్రన్న, ధనుంజయ, ఎస్.అనిల్ కుమార్, సర్వే అధికారి బూక్య దేశాయి, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత తదితరులున్నారు.

## కళ్యాణ్ నగర్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

గోదావరిఖని కళ్యాణ్ నగర్ ఆటో స్టాండ్ ఆటో డ్రైవర్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మివాణి, డాక్టర్ నారాయణ, డాక్టర్ పతంగు రవి, వెంకటేశ్వర్లు, దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపన్యాసకునిగా గడ్డం అశోక్ రెడ్డి

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



ఉత్తమ ఉపన్యాసకునిగా మండలంలోని గర్రెపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కాలశాల లో కామర్స్ అధ్యాపకునిగా పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్ క్యాడర్లో ఉత్తమ ఉపన్యాసకునిగా అశోక్ రెడ్డి ఆదివారం గణతంత్ర దినోత్సవం లో భాగంగా పెద్దపల్లి కలెక్టరేట్ ఆవరణలో జరిగిన వేడుకల్లో కలెక్టర్ శ్రీ కోయ హర్ష నుండి అవార్డును అందుకున్నారు. గత 27 సంవత్సరాల నుండి వివిధ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పనిచేస్తూ అత్యుత్తమ విద్యా బోధన ,మొదటి జనరేషన్ అయిన పేద దళిత జాతుల కోసం విద్య వ్యాప్తి, ప్రాముఖ్యత ,అవగాహన ,చైతన్యం కల్పించడంలో అమోఘమైన పాత్ర వహిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఎనలేని కృషి చేశారు. 2012 లో తన సేవలకు గాను రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపన్యాసకునిగా కూడా అశోక్ రెడ్డి అవార్డు ను అందుకున్నారు.

## ఎలక్ట్రికల్ ఎడిఇ వెంకటేశ్వర్లుకు ఉత్తమ ఉద్యోగిగా పురస్కారం

గోదావరిఖని, ప్రభాతవార్త:



విద్యుత్ వినియోగదారుల సమస్యలు సత్వరమే పరిష్కరించడంలో, వారికి నాణ్యమైన విద్యుత్‌ను నిరాటంకంగా సరఫరా చేయడంలో ప్రతిభ కనబరిచి నందుకు గాను గోదావరిఖని ఎన్‌పిడిసిఎల్ ఎలక్ట్రికల్ ఎడిఇ కె.వెంకటేశ్వర్లు ఉత్తమ ఉద్యోగిగా పురస్కారం అందుకున్నారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం వరంగల్ జిల్లా కేంద్రంలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయం విద్యుత్ భవన్‌లో టిజి ఎన్‌పిడిసిఎల్ చెర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి వెంకటేశ్వర్లుకు పురస్కారం అందజేసి, అభినందించారు.

## ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్న ఫీల్డ్ అసిస్టెంట్

ఓదెల ప్రభాతవార్త:

76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఓదెల మండలం ఓదెల గ్రామంలో ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న చెరుకు వాసు తన ఉద్యోగరీత్యా ఫీల్డ్ అసిస్టెంట్ లో ఉత్తమ సేవలు చేసినందుకు ప్రభుత్వము గుర్తించి 76వ గణతంత్రం దినోత్సవ సందర్భంగా పెద్దపల్లి కలెక్టర్ రేట్ ప్రాంగణంలో చెరుకు వాసుకు ఉత్తమ ప్రశంస పత్రం అందజేసిన డిఆర్డిఏ పిడి కళాందిని ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్న చెరుకు వాస్ కు మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు ఓదెల గ్రామ ప్రజలు నాయకులు అభినందనలు తెలిపినారు.

## దేశంలోనే అత్యుత్తమమైన ప్రభుత్వ బొగ్గు రంగ సంస్థ సింగరేణి

గోదావరిఖని, ప్రభాతవార్త:

దేశంలోనే అత్యుత్తమమైన ప్రభుత్వ బొగ్గు రంగ సంస్థ సింగరేణి అని సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ అన్నారు. ఇందులకు మనందరి సమష్టి కృషి ఫలితమే కారణమని అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆర్జీ1 జియం ఆఫీసు, జవహార్ లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు డి.అనిత లలిత్ కుమార్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, గీతాలాపన చేసి, ఎస్అండ్‌పిసి, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్, వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆలరించాయి. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి సెంట్రల్ సెక్రటరి స్వామి, ఎఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సిఎంఓఐ అధ్యకుడు బి.మల్లేశం, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోషం, ఎస్ఓటు జిఎం గోపాల్ సింగ్, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, ఇతర అధికారులు సాయి ప్రసాద్, ఆంజనేయ ప్రసాద్, కర్ణ, చంద్రశేఖర్, ఆంజనేయులు, జితేందర్ సింగ్, వరప్రసాద్, కుమార స్వామి, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్, హనుమంత రావు తదితరులున్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్ట్ ఆవరణలో న్యాయమూర్తి దుర్గం గణేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శ్రావణ్ కుమార్, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, మున్సిపల్ కార్యాలయంలో ఇన్చార్జి కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, చిన్నకల్వల సొసైటీలో చైర్మన్ మోహన్ రావు, సుద్దాల సొసైటీలో చైర్మన్ మహిపాల్ రెడ్డి, తొగర్రాయి సొసైటీలో చైర్మన్ కోట వీణ, దొరపల్లి సొసైటీలో చైర్మన్ సందీప్ రావు, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ రమాదేవి, ప్రభుత్వ కళాశాల, హైస్కూలులలో జాతీయ జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు వివిధ మహనీయుల వేషధారణతో పురవీధుల గుండా ర్యాలీని నిర్వహించి దేశభక్తిని చాటారు

## టీజీఐసీ విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు అందుకున్న గోలివాడ ప్రదీప్ కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ టీజీఐసీ ద్వారా ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో భాగంగా విలేజ్ ఇన్నోవేషన్ 2025 అవార్డును అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గోలివాడ ప్రదీప్ కుమార్ గ్రామ కార్యదర్శి సాగర్ చేతుల మీదుగా ఆదివారం అందుకున్నారు. ఈ సందర్భంగా గోలివాడ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే కొత్త ఆవిష్కరణ చేసినందుకు తనకు విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు 2025 రావడం సంతోషంగా ఉన్నదని అన్నారు. తనకు ఈ అవార్డు అందజేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపల్లి గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామస్తులు ధర్మాజీ శ్రీనివాస్, బోరె రాజ్ కుమార్, గుమ్ముల కిరణ్, గుమ్ముల రాజ్ కుమార్, గుమ్ముల నారాయణ తదితరులున్నారు.

## కృష్ణవేణి లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



స్థానిక అడ్డగుంటపల్లి లోని కృష్ణవేణి విద్యాసంస్థలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కరిపటానికి పూలమాలవేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు విశేషంగా అలరించాయి పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పోషకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది

..ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి మండలం చిట్యాలపల్లి గ్రామంలో పైలట్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం మంజూరు పత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని సంక్షేమ పథకాలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దీనిలో భాగంగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు మండలంలోని చిట్యాలపల్లిలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మంజూరు పత్రాలను ఇవ్వడం జరిగిందన్నారు. రానున్న నాలుగేళ్లతో పాటు, మరో ఐదేండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, నియోజకవర్గంలోని అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేక ప్రచారం చేస్తూ గ్రామాల్లో కొంతమంది ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని, వారు మాత్రం పదేళ్ల అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని అలాగే ఒక్క ఇళ్లు కట్టించిన పాపాన పోలేదన్నారు. అబద్ధపు ప్రచారం చేసే వారిని నమ్మి ప్రజలు ఆందోళనకు గురి కావద్దన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి పెద్ద కొడుకునై సంక్షేమ పథకాలు వారి గడపలకు చేరవేర్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజాలంపురం చందు మండల, జిల్లాస్థాయి అధికారులతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది
గత పది ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు



**గంగాధర.. ప్రభాత వార్త** గంగాధర మండలం కురిక్యాలలో 1091 మందికి రైతు భరోసా, 146 మందికి రేషన్ కార్డులు , 25 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 16 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా లబ్ధిదారులకు ఎమ్మెల్యే మంజూరి పత్రాలను అందజేశారు చొప్పదండి నియోజకవర్గం లోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తాము. మండలంలో ని ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని సంక్షేమ పథకాలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గంగాధర మండలం కురిక్యాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల అందజేయడం జరిగింది. రానున్న నాలుగేళ్లతో పాటు, మరో ఐదేండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుంది. విడుదల వారీగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందజేస్తాం. ప్రభుత్వంపై వ్యతిరేక ప్రచారం చేస్తూ గ్రామాల్లో కొంతమంది ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. అబద్ధపు ప్రచారం చేసే వారిని నమ్మి ప్రజలు ఆందోళనకు గురి కావద్దు. చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి ఇంటికి పెద్ద కొడుకునై సంక్షేమ పథకాలు వారి గడపలకు చేరవేర్చే విధంగా కృషి చేస్తాను. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్, జడ్పీ సీఈవో శ్రీనివాస్ , కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, ఎమ్మార్వో అనుపమ రావు, ఎంపీడీవో రామ్, ఎంపీఓ జనార్దన్, స్పెషల్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రమ్య, పంచాయతీ కార్యదర్శి జ్యోతి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,దుబ్బాసి బుచ్చయ్య,సత్తు కనుకయ్య, జావ్వాజి మహేందర్, మహేష్, వెంకటేష్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర వస్తువుల పంపిణీ చేసిన కౌన్సిలర్

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి మున్సిపాలిటి పరిధిలోని 2వ వార్డు కౌన్సిలర్ మాదూరి శ్రీనివాస్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికలకు నిత్యవసర వస్తువులు పంపిణి చేశారుఈ సందర్భంగా మున్సిపల్ ఫోరం అధ్యక్షుడు, కౌన్సిలర్ మాదూరి శ్రీనివాస్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలో కౌన్సిలర్ ఎన్నిక కావడంఅదృష్టంగా ఉందని ఈ ఐదు సంవత్సరాల పదవీకాలం ముగిసినందున ఆయన తండ్రి కి.శే మాదూరి అంజయ్య గారి జ్ఞాపకార్థం అమ్మ మాదూరి సరోజన చేతుల మీదుగా మున్సిపల్ కార్మికులందరికి సన్మానం చేసి నిత్యవసర వస్తువులు దుస్తులు, చీరలు, బియ్యం, నూనె, పప్పు, సబ్బులు, మెదలగు సరుకులను అందించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు వైస్ చైర్పర్సన్ ఇప్పనపెల్లి విజయ సాంబయ్య, కౌన్సిలర్లు కొట్టే అశోక్, చేపూరి హేమ సత్యనారాయణ, బిజిలి అనిత, కొత్తూరి మహేష్, కొత్తూరి స్వతంత్ర భారతి నరేష్, పేరుమాండ్ల మానస గంగయ్య, దండె జమున కృష్ణ, ఎండి అజ్జు,కొత్త గంగారెడ్డి, కొల్లూరి ఆనందం, కటుకం మహేష్, సాంబయ్య, మల్లేశం, ఖాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్య సంస్థలలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

చొప్పదండి ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో మువ్వన్నెలజెండా రెపరెపలాడింది ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాల జవహర్ నవోదయ విద్యాలయం ఆదర్శ పాఠశాల కస్తూరిబా పాఠశాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రైవేటు పాఠశాలలు సిద్ధార్థ గీతా విద్యాలయం వీణదరి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సెయింట్ మదర్ తెరిసా లిటిల్ ఐలాండ్ ఎక్సలెంట్ అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆకాష్ పబ్లిక్ స్కూల్ గీర్వాణి పాఠశాల లలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాలలో ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి పి మంగతాయారు నిమ్మల సుధాకర్ భార్గవి వైద్యుల రాజిరెడ్డి జంగం శ్రీనివాస్ కరస్పాండెంట్లు దాసరి శ్రీపాల్ రెడ్డి గుర్రం ఆనంద రెడ్డి తిప్పర్తి శ్రీనివాస్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి నాగోతు వినోద్ కుమార్ తమ్మడి కనకరాజు కడారి రవికుమార్ కొండ గంగయ్య వడ్నాల స్వప్న కునమల్ల దేవానంద్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకట్టుకున్నాయి



# చొప్పదండి వార్త



## గణతంత్ర వేడుకలలో గురుకుల విద్యార్థులు

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాల విద్యార్థులు కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర వేడుకలలో పాల్గొని పలువురిని అలరింపజేశారు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని గురుకుల విద్యార్థులకు అధికారికంగా పిలుపు రావడంతో 50 మందికి పైగా విద్యార్థులు దేశ ఔన్నత్యాన్ని భారత రాజ్యాంగాన్ని చాటే విధంగా పాట పాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా వారిని జిల్లా కలెక్టర్ పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా గురుకులకళాశాల ప్రిన్సిపల్ స్వాతి వైస్ ప్రిన్సిపల్ పద్మజ రత్నమాల తదితరులు సంగీతం ఉపాధ్యాయుని శ్రీ నిజ ను ప్రత్యేకంగా అభినందించారు విద్యార్థులకు అత్యున్నతంగా శిక్షణ ఇచ్చినందుకు అభినందించారు

## గర్శకుర్తి పద్మశాలి ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

గంగాధర. ప్రభాత వార్త



గంగాధర మండలం లోని గర్శకుర్తి గ్రామంలో పద్మశాలి కుల బంధువుల ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు, పద్మశాలి సేవా సంఘం, కార్మిక సంఘం వద్ద గవర్నమెంట్ స్కూల్ పిల్లలు జాతీయ గీతం ఆలపించి జెండా కార్యక్రమం జరిపినారు పద్మశాలి సేవా సంఘం వద్ద అన్నల్ దాసు లక్ష్మి రాజం, కార్మిక సంఘం వద్ద అధ్యక్షుడు గడ్డం నారాయణ చేతుల మీదుగా జాతీయ పతాకం ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుండా రాజేశం ,నల్ల శ్రీనివాస్, దూస సురేందర్, అలువాల రాజేశం, చిందం చంద్రశేఖర్, వ్ అలువాల విటోబా, (తాజా )మాజీ సర్పంచ్ అలువాల నాగలక్ష్మి తిరుపతి, మాజీ సర్పంచ్ కల్వకోట సవితదేవి శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ తడిగొప్పుల రజిత రమేష్ , భావన ఋషి స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు గజ్జల శ్రీనివాస్, అలువాల గణేష్, వేముల శ్రీనివాస్, అన్నలుదాస్ శ్రీనివాస్ ,కోలిపాక రాజు, చిప్ప శ్రీనివాస్, కొలిపాక తిరుపతి, కొలిపాక రమేష్ , చిందం శ్రీకాంత్ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు రేణికుంట శ్రీనివాస్,పద్మశాలి కుల బంధువులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తదుపరి స్వీట్ పంపిణీ కార్యక్రమం చేశారు

## అవిజ్ఞ లో గణతంత్ర వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి పట్టణంలోని అవిజ్ఞ ఆస్పత్రిలో గణతంత్ర వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ బోడ దీపక్ కుమార్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం ఆసుపత్రి సిబ్బందికి స్వీట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై వారికి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ బోడ ఎల్లారెడ్డి రాకేష్ రెడ్డి వాళ్లు సిబ్బంది పాల్గొన్నారు

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తాం

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ అర్బన్ మండలం శాబాష్ పల్లి గ్రామంలో ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాలు అమలు**

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**

అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందజేస్తామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. వేములవాడ అర్బన్ మండలం శభాష్ పల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీనీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు , రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. ఇంకా ఆయా గ్రామాల్లో పథకాలకు



సంబంధించి దరఖాస్తు చేసుకోని వారు ఉంటే సంబంధిత కార్యాలయాల్లో అర్జీలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ ఆఫీసర్ శ్రీనివాస్, వేములవాడ ఎంపీడీవో మల్హోత్రా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పథకాలు ప్రారంభం

**చందుర్తి జనవరి 26 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండలం కొత్తపేట గ్రామంలో నాలుగు నూతన పథకాలను అధికారులు ఆదివారం ప్రారంభించారు, గ్రామంలో 5 రేషన్ కార్డులు,23 మంది పేర్లు చేర్చుట , 17 మందికి ఇందిరమ్మగృహాలు, ఆత్మీయ భరోసా పథకం కింద 8 మందికి ,రైతు భరోసా 63 మంది లబ్దిదారులకు 8 లక్షల ప్రోసిడింగ్ లను అధికారులు అందజేశారు.. ఈ సందర్భముగా అధికారులు మాట్లాడుతూ, నాలుగు ప్రతిష్మాత్మక పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణల రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించగా ఇందులో భాగంగా చందుర్తి మండలం కొత్తపేట గ్రామం లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రారంభించడం జరిగిందన్నారు, ఎవరు కూడా పథకాలు రాలేదని ఆందోళన చెందవలసిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వస్తాయని అన్నారు... ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ , ఎంపిడిఓ ప్రదీప్ కుమార్, ఎస్ ఐ అంజయ్య, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ బొజ్జ మల్లేశం, మాజీ జడ్పీటిసి నాగం కుమార్, వ్యవసాయ అధికారి దుర్గారాజు, ఉపాధి హామీ ఎపిఓ రాజయ్య, జూనియర్ అసిస్టెంట్ రమాదేవి నాయకులు నేతికుంట జలపతి, సంతపురి బాలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రోత్సహించే దిశగా విద్యార్థులకు ఆర్థికసాయం అందజేత

**- ఆలయ ఏఈఓ గట్టు శ్రావణ్ కుమార్**

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**



దక్షిణ కాశీగా పేరు గాంచిన ప్రసిద్ధ శైవక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి అధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రాజరాజేశ్వర సంస్కృత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆలయ ఏఈఓ శ్రావణ్ కుమార్ తండ్రి స్వర్గీయ గట్టు నరసింహ రావు జ్ఞాపకార్థం సంస్కృత భాష లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులకు విద్యార్థులను ప్రోత్సహించే దిశగా నగదు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సమంతిక జ్యోతిష్య వేద పాఠశాల(హైదరాబాద్) వారు, ఏఈఓ శ్రావణ్ కుమార్ సౌజన్యంతో బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వర సంస్కృత పాఠశాల విద్యాసంస్థ కార్యదర్శి, వేములవాడ రాజన్న ఆలయ కార్యనిర్వహణాధికారి(ఈఓ) వినోద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రత వహించి బాగా చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని పిలుపునిచ్చి ఏఈఓ శ్రావణ్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్కృత పాఠశాల ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, ఏఈఓలు శ్రావణ్ కుమార్, జయకుమారి, రిటైర్డ్ ఏఈ శేఖర్, డిఈ మహిపాల్ రెడ్డి, సంస్కృత పాఠశాల పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**



భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని పాత ఆంధ్రా బ్యాంకు చౌరస్తాలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, కౌన్సిలర్ నరాల శేఖర్, మాజీ ఎంపీటీసీ రాజేందర్, వెంగల శ్రీకాంత్ గౌడ్, కూరగాయల శేఖర్, పులి రవి, మహేష్, పోతు అనిల్, శీలం విజయ్ యాదవ్, భగవాన్, ప్రేమ్ చారీ, గుడిసె దేవరాజు, అరుణ్, రాజి రెడ్డి, రవి, భాస్కర్ లు జెండా ఆవిష్కరించారు.

**- బిజెపి ఆధ్వర్యంలో....**

భారతీయ జనతా పార్టీ అర్బన్ మండల శాఖ అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నంది కమాన్ వద్ద ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, సీనియర్ నాయకులు లింగపల్లి శంకర్, ఏరెడ్డి రాజిరెడ్డి, సంతోష్ యాదవ్, అంజన్న యాదవ్, ప్రశాంత్, భాస్కర్, అంజన్న, రమేష్, లక్ష్మణ్, నర్సయ్య, శ్రీధర్, సంజీవ్ రెడ్డి, అజయ్, మధు, శ్రీనివాస్, శేఖర్, భాను, చిన్న, హరీష్, శ్రీనివాస్ రెడ్డి, మధు, సుమన్ రెడ్డి, రవి, లక్ష్మారెడ్డి, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**- ప్యాక్స్ కార్యాలయంలో....**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ప్యాక్స్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ప్యాక్స్ ఛైర్మెన్ ఏనుగు తిరుపతిరెడ్డి, డైరెక్టర్ల తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను గుర్తు చేసి వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ బింగి మహేష్, ప్యాక్స్ వైస్ ఛైర్మన్ లక్ష్మి కాంతరావు, డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- కార్యాలయంపై జెండా ఎగురవేసిన ఈవో వినోద్ రెడ్డి**

**వేములవాడ, ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆలయ కార్యనిర్వహణ అధికారి కార్యాలయంపై ఈవో వినోద్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు, ఎస్పిఎఫ్ సిబ్బంది ఉన్నారు.



# వేములవాడ వార్త

## ప్రశంసా పత్రాలు అందుకున్న వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ మారుతి

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**





వ్తేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ ఎస్ఐ మారుతి లు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఆదివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఉత్తమ సేవల గాను ప్రశంసా పత్రాలను పొందిన సిఐ శ్రీనివాస్ ఎస్ఐ మారుతి లకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో పాటు అధికారులు పాల్గొన్నారు

## ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్న హెడ్ కానిస్టేబుల్

**చందుర్తి జనవరి 26 ప్రభాత వార్త:**



విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్ బీ హెడ్ కానిస్టేబుల్ బుట్టం దేవరాజం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు, దేవరాజం చందుర్తి సర్కిల్ పరిధిలో ఎస్బి హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ విది నిర్వహణలో ప్రతిభ కనబరచడంతో ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంస పత్రం

**చందుర్తి జనవరి 26 ప్రభాతవార్త:**



విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్స్ నాగరాజు గౌడ్, సమీ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రాలను అందు కున్నారు, ఇద్దరు కానిస్టేబుళ్లు చందుర్తి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ విది నిర్వహణలో ప్రతిభ కనబరచడంతో ప్రశంస పత్రానికి ఎంపికయ్యారు, ప్రశంస పత్రాలను అందుకున్న కానిస్టేబుళ్లను ఎస్సై అంజయ్య అభినం దించారు.

# హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకోవాలి

**ఆర్.జి3 జి.యం.**

రామగిరి ప్రభాతవా ర్త:



76వ గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకుని సింగరేణి సంస్థ రామగుండం 3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో జి.యం. కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన ప్రధాన వేడుకల్లో రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తదుపరి నిర్వహించిన కవాతు ప్రదర్శనలో భాగంగా ఏరియా సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1950, జనవరి 26 న అమలులోకి వచ్చిందన్నారు. ప్రజలే పాలకులుగా రూపు దిద్దుకున్న మన భారత దేశానికి ఒక దశ, దిశ కల్పించడం కోసం రాజ్యాంగ రూపకల్పన చేశారన్నారు. భారత రాజ్యాంగ ప్రతిని రూపొందించిన కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహరించి, రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారిని మనం మరిచిపోలేమన్నారు. వారు దేశంలోని భిన్న నాగరికతలు, భిన్న మతాలు, కులాలు, ప్రాంతాలకు ప్రాధాన్యమిస్తూ రాజ్యాంగ రూపకల్పన చేశారన్నారు. ప్రతీ ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిని గ్రహించి, హక్కుల కోసమే కాకుండా, బాధ్యతలను కూడా తెలుసుకొని జీవించాలన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ఉద్యోగుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ప్రతి ఉద్యోగి వారి వారి స్థాయిలో బాధ్యతతో కూడిన విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రస్తుతం మార్కెట్ లో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా పని చేస్తేనే సంస్థ మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారం, ప్రత్యేకంగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ఏరియా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా పరిసర ప్రాంతాల ప్రజల కోసం ఎన్నో సామాజిక, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా, సంస్థ సామాజిక బాధ్యత క్రింద కోట్లాది రూపాయలు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. అందరికీ గణతంత్ర దినోత్స వ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులచే నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. గత సంవత్స రం విజిలెన్స్ అవగాహన వారత్సో వాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. కోల్ ఇండియా స్థాయిలో వివిధ విభాగాల్లో గెలుపొందిన వారిని సన్మానించారు. సెక్యూరిటీ సిబ్బందికి నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ వేడుకల్లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్.వెంకట రమణ, సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకర రావు, విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటు జియం జి.రఘుపతి, సత్యనారాయణ, ఏజీఎం ఫైనాన్స్ శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారులు కె.నాగేశ్వర రావు, జె.రాజశేఖర్, పర్స నల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు చంద్రశేఖర్, షబ్బి రుద్దీన్, రాజారెడ్డి, జనార్ధనరెడ్డి, రామ్మోహన్, రాజేంద్ర ప్రసాద్, కళ్యాణ్, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, సేవా సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద నివారణ కోసం రూ.50వేల విరాళం

**వ్యాపారవేత్త జనార్ధన్ రెడ్డి ఉదారత**

మంథని ప్రభాతవార్త:



మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యానభ్యసించే విద్యార్థులు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ఉండేవిధంగా పాఠశాల ఎదురుగా ఉన్న రోడ్డుపైన భారీ కెడ్లు స్పీడ్ బ్రేకర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి. మాజీ ఎంపీటీసీ వ్యాపారవేత్త శీలం జనార్ధన్ రెడ్డి రూ.50,000 ఆదివారం విరాళ్లాల అందించారు. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వందల మంది విద్యార్థులు ప్రతిరోజు విద్యను అభ్యసించడానికి ప్రధాన రహదారి దాటి వెళ్ళటంతో ప్రమాదం పొంచి ఉంది. అదేవిధంగా ఇక్కడ గతంలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి హైదరాబాదులో ప్రముఖ వ్యాపారవేత్త అయినా శీలం జనార్దన్ రెడ్డి విద్యార్థుల విలువైన ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని ప్రధాన రహదారి పైన భారీ కేడ్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా సంబంధిత ఏజెన్సీ లతో మాట్లాడి వారికి రూ. 50,000 అందించారు. ఇదిలా ఉండగా ప్రతిరోజు రోడ్డు దాటడానికి పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండడానికి మరియు వాహనాల వేగాన్ని తగ్గించడానికి బారికేడ్లు ఏర్పాటు చేయాలని మంథని పోలీస్ అధికారులను రోడ్లు భవనాల అధికారులను కోరుతూ ఎక్లాస్ పూర్ మెయిన్ రోడ్డు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి వ్యాపారవేత్త శీలం జనార్దన్ రెడ్డి రూ.50,000. సహాయం చేయటం పట్ల మాజీ ఎంపిటిసి పెంద్రు చైతన్య ప్రభాకర్ రెడ్డి తో పాటు గ్రామ ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## రత్నాపూర్ లో సంక్షేమ పథకాల ప్రొసీడింగ్స్ అందజేత

రామగిరి ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హులైన వారికి ఆదివారం సంబంధిత అధికారులు ప్రొసీడింగ్స్ అందించారు. రామగిరి మండలం రత్నాపూర్ రైతు వేదికలో ప్రజా పాలనలో భాగంగా నాలుగు పథకాలను ఆర్డీవో కే. సురేష్,మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి రాజేందర్ లు అర్హులైన లబ్ధిదారులకు 4 పథకాల కింద ప్రొసీడింగ్స్ అందించారు.రైతు భరోసా 284, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 128, రేషన్ కార్డులు 134, ఇందిరమ్మ ఇండ్లు 33 మందికి ప్రొసీడింగ్ కాపీలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజ రాణి ,ఎమ్మార్వో రామచందర్, ఏవో శ్రీకాంత్ ,ఏఈఓ అరవింద్,డిప్యూటీ తాసిల్దార్ మానస, ఎంపీ ఓ ఉమేష్ ,ఏపీ ఓ లక్ష్మణ్ , టి ఏ ,పంచాయతీ కార్యదర్శులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన శ్రీను బాబు

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం ఆదివారంపేట గ్రామములో మైదం లలితమ్మ ఇటీవల మృతి చెందగా వారి దశ దిన కార్యక్రమానికి దుదిల్ల శ్రీనుబాబు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వేపచెట్టు రాధమ్మ, వేపచెట్టు వెంకయ్య,జడల రాణి వాల్ల అమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా నాగేపల్లి గ్రామంలోని మట్ట కొమురయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రం అందుకున్న తిరుపతిరావు

రామగిరి(8 ఇంక్లైన్ కాలనీ) ప్రభాతవార్త:



ఆర్జీ 3 ఏరియా లోని ఓపెన్ కాస్ట్ మైన్ 1 లో హెడ్ ఓవర్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న ధరండి తిరుపతి రావు కు 76వ రిపబ్లిక్ డే ఉత్స వాల సందర్భంగా కొత్తగూడెంలో ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రాన్ని సింగరేణి సి అండ్ ఎండి బలరాం నాయక్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రశంస పత్రం అందుకున్న తిరుపతిరావు ను యూనియన్ నాయకులు,తోటి అధికారులు, కార్మికులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్లు యూనియన్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

బుగ్గారం ప్రభాతవార్త:

మండలంలోని ప్రభుత్వ కార్యాలయలలో , వివిధ గ్రామాలలో గణతంత్ర దినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మజీద్, ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో అఫ్జల్ మియా, పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీధర్ రెడ్డి, వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి అక్షిత, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షుడు వేముల సుభాష్, కళ్యాణి పాఠశాలలో అబ్దుల్ రహమాన్ , శ్రీ గ్లోబల్ పాఠశాలలో నక్కరాజు జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు, నగునూరి నర్స గౌడ్ నాయకులు జంగ శ్రీనివాస్, తాడేపు లింగన్న, సికిరి అంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మంథని ప్రభాతవార్త :



గణతంత్ర దినోత్స వ వేడుకలను ఆదివారం మంథనిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సి పల్ కార్యాలయంలో కమిషనర్ మనోహర్ జండా ఆవిష్కరణ చేశారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సురేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాల యంలో తాసిల్దార్ రాజయ్య,, మంత్రి శ్రీధర్ బాబు క్యాంపు కార్యాలయంలో వ్యక్తిగత సహాయకుడు ఆకుల చంద్రశేఖర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ జెండా వద్ద మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, బిజెపి పార్టీ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి, సింగిల్ విండో కార్యాల యంలో చైర్మన్ కొత్త శ్రీనివాస్, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద అంజని మిశ్రా జాతీయ జెండా ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్స వ సందర్భంగా వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు ప్రభాత భేరి పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సోదరులు శ్రీను బాబు, మున్సి పల్ చైర్ పర్స న్ రమ సురేష్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల ప్రొసీడింగ్స్ అందించిన అధికారులు

మంథని రూరల్ ప్రభాతవార్త:



ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్నాం వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హులైన వారికి ఆదివారం అధికారులు ప్రొసీడింగ్స్ అందించారు. మంథని మండలంలోని అడవి సోమన్ పల్లి గ్రామపం చాయతీలో ప్రజా పాలనలో భాగంగా నాలుగు పథకాలను మండల ప్రజా పరిషత్ మంథని ప్రత్యేక అధికారి ఆది రెడ్డి అర్హులైన లబ్ధిదారులకు 4 పథకాల కింద ప్రొసీడింగ్స్ అందించారు. 272 మందికి ఇందిరమ్మ ఇండ్లు 49 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 67 మందికి రేషన్ కార్డులు, 435 మందికి రైతు భరోసా ప్రొసీడింగ్ కాపీలను అందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాసు , ఎంపీడీవో ,ఎమ్మార్వో గ్రామ ప్రత్యేక అధికారి జాఫర్, ఏడిఏ అంజనీ మిశ్రా, ఏవో ,ఏఈఓ ,డిప్యూటీ తాసిల్దార్, ఎంపీ ఓ ,ఏపీ ఓ , జే ఈ, టి ఏ ,పంచాయతీ కార్య దర్శులు క్షేత్ర సహాయకులు గ్రామపంచాయతీ పరిధిలో గల గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలో 76వ గణతంత్ర దినోత్స వ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సుమన్, సింగల్ విండో కార్యాలయంలో సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు, ఎంఆర్సి కార్యాలయంలో ఎంఇఓ ఓదెలు, మండల ప్రజా పరిషత్ ఎకార్యాలయంలో ఎంపిడిఓ సురేష్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గోపతి నరేష్, వెలుగు కార్యాలయంలో ఎపిఎం పద్మతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాలను ఆవిష్కరించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గొల్లపల్లి మండలం తో పాటు మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో, కుల సంఘ భవనాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి పోలీసుల గౌరవ వందనం అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వరందన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం వంటి ఎన్నో హక్కులను ప్రజలకు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. మండల పరిషత్ లో ఎంపీడీవో రామిరెడ్డి, పిహెచ్సి లో డాక్టర్ శ్రీకాంత్ ,పోలీస్ స్టేషన్ లో ఎస్సై చిర్ర సతీష్ ,మహిళా సమాఖ్య భవనంలో ఏపీఎం త్రివేణి,ఎం జె పి గురుకుల పాఠశాలలో సుస్మిత, కస్తూర్బా లో పద్మ,ఏఎంసీలో భీమ సంతోష్,ఫాక్స్ లో చైర్మన్ డా"సుంకిసాని రాజ సుమన్ రావు, అంగన్వాడి కేంద్రాలలో భోజనపు అనంతలక్ష్మి,హరిప్రియ,జమున, కుల, ఇతర సంఘ భవనాలలో సంఘ అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.గొల్లపల్లి మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో 150 అడుగుల జాతీయ పతాకంతో గ్రామంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

## బహుజన నాయకునికి దక్కిన అరుదైన గౌరవం మంద కృష్ణమాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం

-పద్మశ్రీ అవార్డు రావడం పై హర్షం వ్యక్తం చేసిన ఎం ఆర్ పి ఎస్ నాయకులు

ఎండపల్లి, ప్రభాతవార్త:



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, సామాజికవేత్త మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించిన నేపథ్యంలో ఎండపల్లి మండల ఎం ఆర్ పి ఎస్, నాయకుల ఆధ్వర్యంలో ,స్థానిక వివేకానంద కూడలి వద్ద మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు , పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులుగా, కాకుండా సామాజికవేత్తగా ఆరోగ్య శ్రీ పథకానికి బీజం వేసిన నాయకుడిగా వికలాంగులు, వితంతు పెన్షన్ల సాధనలో కీలకపాత్ర పోషించిన మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ గౌరవం దక్కడం పై హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల, ఎం ఆర్ పి ఎస్ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు,

## ఉత్తమ గోపాల మిత్రుగా నర్సయ్య

పెగడపల్లి, ప్రభాతవార్త:



గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ గోపాల మిత్రగా బతికపెల్లి సెంటర్ గోపాల మిత్ర నర్సయ్య కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఉత్తమ గోపాలమిత్ర అవార్డు అందుకున్న నర్సయ్య ను వెటర్నరీ సిబ్బంది, మిత్రులు అభినందించారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ధర్మారం ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం ఆధ్వర్యం లో ఘనంగా76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ తలమక్కి రవీందర్ శెట్టి జాతీయ పతాకం ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ తలమక్కి రవీందర్ శెట్టి సెక్రెటరీ అబ్దుల్ ముజాహిద్ కోశాధికారి కట్ట రమేష్, రీజియన్ చెర్మెన్ లయన్ తన్నీరు రాజేందర్ జోన్ చైర్మన్ లయన్ కామని శ్రీనివాస్ జిల్లా కోఆర్డినేటర్ లయన్ సామ ఎల్లారెడ్డి జూశి 1 లయన్ ఇప్ప మల్లేశం , లయన్ భూత గడ్డ రవి లయన్ కుంట రాజు . లయన్. విట్ట రవి లయన్ అక్కనపెల్లి చంద్రయ్య . మరియు ప్రైమరీ స్కూల్ టీచర్ ఇన్చార్జ్ సురేష్ నాయక్ స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు, స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు ,స్వీట్లు ,పంపిణీ చేయడం జరిగింది.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జెండా ఆవిష్కరించగా, తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ కృష్ణ చైతన్య, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్ , వ్యవసాయ సహకార సంఘంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏ ఎం సి చైర్పర్సన్ చిలుముల లావణ్య , వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఎంతోమంది అమర వీరుల త్యాగంతో దేశానికి స్వాతంత్రం వచ్చిందని, అలాగే దేశంలోని ప్రజలందరికీ సమన్యాయం ఉండేలా రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పురవీధుల్లో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద యువకుడి వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి మండలం నక్కల పేట గ్రామానికి చెందిన సునారికారి ప్రదీప్ అనే యువకుడు కరీంనగర్ లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వైద్య ఖర్చుల కోసం పూణేలో నివాసం ఉంటున్న నక్కల పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గంజాయిల చంద్రకాంత్ తన వంతుగా రూ. 5 వేలు సాయం అందించారు.ప్రదీప్ తల్లిదండ్రులు నిరుపేదలు కావడంతో విషయం తెలుసుకున్న చంద్రకాంత్ తనవంతుగా కొంత సాయం అందించాలని భావించి గ్రామ మాజీ సర్పంచ్ నల్ల శ్రీహరికి రూ. 5 వేలు పంపించాడు. వెంటనే ఆయన ఆస్పత్రికి వెళ్లి వాటిని ప్రదీప్ తండ్రికి అందించారు.

## బంజేరుపల్లి లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పంపిణీ

-ముఖ్య అతిథి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మారం ప్రభాతవార్త:



పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం బంజెరుపల్లి గ్రామంలో ఆదివారం రోజున ప్రజాపాలన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని నాలుగు పథకాలను మండల స్థాయి అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించి,గ్రామంలో అర్హులైన 48 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు,143 మందికి ఇందిరమ్మ ఇళ్లు,320 మందికి రైతు భరోసా,11 మందికి రైతు ఆత్మీయ భరోసాకు సంబంధించి సాంక్షన్ ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఎంసీ చైర్మన్ రూప్ల నాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గేటు నిర్మాణానికి,విద్యార్థుల స్నాక్స్‌కి దాతల విరాళం

గొల్లపల్లి ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని అగ్గిమల్ల ఉన్నత పాఠశాలలో గేటు నిర్మాణానికి,పదవతరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతుల నిర్వహణ కోసం టిఫిన్స్‌కి దాతలు విరాళం అందించారు. పాఠశాలలోని మెట్లకు గేట్ లేకపోవడం వల్ల కొంతమంది ఆకతాయిలు పైకి వెళ్లి మద్యపానం,ధూమపానం చేస్తున్నారని ఉపాధ్యాయులు గ్రామస్తులకు తెలపడంతో గేటు నిర్మాణానికి దాతలు విరాళం అందించారు. వారిలో లయన్స్ క్లబ్ గొల్లపల్లి వారు 5 వేలు,అగ్గిమల్ల క్రికెట్ టీం సభ్యులు 5 వేలు ,బి ఆర్ ఎస్ నాయకులు కొక్కు అంజి 3 వేలు, ఇందూరి లక్ష్మణ్ 2 వేలు,కొత్త నారాయణ ఒక వెయ్యి రూపాయలు అందించారు. అలాగే పదవతరగతి చదువుతున్న విద్యార్థుల కు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుండగా వారి టిఫిన్స్ కోసం మరియు గణతంత్ర దినోత్సవ వేడుకల బహుమతుల కోసం శ్రీరామ్ జ్యువెల్లర్స్ రాము జగిత్యాల వారు పదివేల విలువ గల వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ బడి అంటే జ్ఞానం నేర్చేదని అలాంటి బడి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు దాతలకు పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఎండపల్లి ,ప్రభాత వార్త:



మండలంలో 76 వ ,గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కడార్ల రవికాంత్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు, అనంతరం మండల ప్రజలకు గణ తంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ ఎడ్ల అనిల్, రెవెన్యూ పరిశీలకులు అన్వేష్, జూనియర్ సహాయకులు మహేష్,సుమలత స్వాతి,రికార్డు సహాయకులు అనసూయ, డేటా ఎంట్రీ ఆపరేటర్ లు ,కరుణాకర్,శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు ,అలాగే టి యూ డబ్ల్యూ జే ఐజెయు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షులు నల్లాల కుమార్ జెండా ఎగురవేశారు, ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొడ్డు రాజేశం గౌరవ అధ్యక్షులు నాగ సముద్రాల శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు బాలసాని శ్రావణ్ కుమార్, కోశాధికారి గుండ గంగయ్య, ప్రచార కార్యదర్శి చిలుక సతీష్, కార్య నిర్వాహక సభ్యులు ఉప్పు రమేష్ , బెత్తపు లక్ష్మి రాజం పాల్గొన్నారు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుల్లకోట , గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి రామచంద్రం, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. గత సంవత్సరం 10వ తరగతి చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ,నలుగురు విద్యార్థులకు ఇదే పాఠశాలలో చదువుకొని ఉపాధ్యాయునిగా గా ఎదిగిన పొనగంటి అంజయ్య వారి తల్లిదండ్రుల పేరుపై ఐదువేల రూపాయలు అలాగే మెమొంటోలను బహుకరించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన ఆటల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇచ్చే బహుమతులకు గాను ఐదువేల రూపాయలను దాత ఒజ్జల మహేష్ అందించారు. మిఠాయిల కొరకై ముదిగంటి వెంకటరమణ రెడ్డి , మూడు వేల రూపాయలు, ఉపాధ్యాయురాలు సుధారాణి విద్యార్థులందరికీ బిస్కెట్లు అందించారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు యువకులు, ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు మునీందర్, రాజ్యలక్ష్మి, నరసింహ చారి, శనిగరపు రవి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్,రమేష్ సరస్వతి, శారద, ప్రసన్న దీపిక, వెంకటేశ్వర్లు , జ్యోతి ,సుధారాణి, భూమేష్, ప్రవీణ్ , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు అలాగే మండలంలో ఊరూ, వాడా త్రివర్ణ జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యా సంస్థల వద్ద జెండాలను ఎగురవేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో ఆదివారం ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు దేశభక్తి గీతాలతో ఊరేగింపుతో దేశభక్తిని చాటారు. తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రవీందర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు, సహకార సంఘం కార్యాలయంలో అధ్యక్షులు ఒరుగంటి రమణారావు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీ ఓ మహేందర్, నయాబ్ తాసిల్దార్ లాస్య శ్రీ, ఆర్ ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వం

- అర్హత గల చివరి లబ్ధిదారుని వరకు సంక్షేమ పథకాలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్‌ఠాకూర్‌లతో కలిసి పాల్గొని పోలీసు గౌరవం వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ వంటి నాలుగు ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, అర్హులైన చివరి లబ్ధి దారుడి వరకు ప్రతి సంక్షేమ పథకం అమల వుతుందని, ఎవరు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని అన్నారు. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని బలంగా విశ్వసించే ప్రజా ప్రభుత్వం జిల్లాలో 58 వేల 896 మంది రైతులకు 446 కోట్ల 54 లక్షల రూపాయల మేర 2 లక్షల రుణ మాఫీ చేసిందని, 26 వేల 652 మంది రైతుల నుంచి 2 లక్షల 29 వేల క్వింటాళ్లకుపైగా సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 85 కోట్ల 33 లక్షల రూపాయలు బోనస్ అందించిందని, భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న 108 ఎకరాల 36 గుంటల భూమికి సంబంధించి రైతులకు 10 లక్షల 89 వేల పరిహారం అందించామని, కోటి 31 లక్షల రూపాయల సబ్సిడీ విడుదల చేసి జిల్లాలో 2866 ఎకరాలలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ చేశామని అన్నారు. గ్రామ సభల ద్వారా ప్రాథమికంగా 13 వేల 638 మందిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు, 12 వేల 705 నిరుపేద కుటుంబాలను నూతన రేషన్ కార్డు జారీకు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం పథకం కింద మన జిల్లాలో మహిళలు బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారని, ఇప్పటివరకు రెండు కోట్ల 40 లక్షలకు పైగా జీరో టికెట్లను జారీ చేశామని తెలిపారు. 11 కోట్ల 29 లక్షల రూపాయల సబ్సిడీని ప్రభుత్వం భరించి లబ్ధిదారులకు 3 లక్షల 80 వేల 717 సిలిండర్లను 500 రూపాయలకే సరఫరా చేసిందని అన్నారు. గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 54 కోట్ల 93 లక్షల సబ్సిడీని ప్రభుత్వం భరించి లక్ష 30 వేల 273 గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ఆరోగ్య శ్రీ క్రింద 17 వేల 750 మందికి 40 కోట్ల 50 లక్షల రూపాయల వైద్య సేవలు అందించామని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకొని వచ్చి కొత్తగా 122 కంటి శస్త్ర చికిత్సలు, 744 డెంటల్ చికిత్సలు, 603 ఆర్థోపెడిక్ సర్జరీలను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జిల్లాలోని 477 పాఠశాలల్లో 15 కోట్ల 54 లక్షల రూపాయలను ఖర్చు చేసి మౌలిక వసతులు కల్పించడం జరిగిందని అన్నారు. జిల్లాలో 610 కోట్ల వ్యయంతో రోడ్లు భవనాల శాఖ ద్వారా ప్రజలకు మౌలిక వసతుల కల్పన దిశగా అనేక ప్రతిష్టాత్మకమైన పనులను చేపట్టామని అన్నారు. టిజి ఐపాస్ క్రింద ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత పెద్దపల్లి జిల్లాలో 317 కోట్ల 56 లక్షల పెట్టుబడితో 817 మందికి ఉపాధి అవకాశాలు కల్పించే 62 వ్యాపారాలకు అనుమతులు ఇచ్చామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఉత్తమ విధులు నిర్వహించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. తదనంతరం గణతంత్ర దినోత్సవ సందర్భంగా చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య ద్వారా స్వశక్తి మహిళా సంఘాలకు 102 కోట్ల 11 లక్షల 50 వేల రూపాయలు, మెప్మా ద్వారా మరో 113 స్వశక్తి సంఘాలకు 14 కోట్ల 62 లక్షల 50 వేల బ్యాంకు లింకేజీ రుణాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి డాక్టర్ హేమంత్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్.మంజుల, డిసిపి ఎం.చేతన, అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, డి.వేణు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీస్, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విశిష్ట సేవలకు అత్యుత్తమ గుర్తింపు

**-జమ్మికుంట మున్సిపల్ కమీషనర్‌కు కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ కమీషనర్‌గా సంవత్సర కాలంగా అత్యుత్తమ సేవలు అందిస్తున్న మున్సిపల్ కమిషనర్ మహ్మద్ అయాజ్‌కు, ఉత్తమ జిల్లా మున్సిపల్ కమీషనర్‌గా ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ప్రశంస పత్రంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ మాట్లాడుతూ వ్యాపార కేంద్రమైన జమ్మికుంటలో 30వార్డులలో ప్రజలు,ప్రజాప్రతినిధులు వార్డులలో ప్రజలకు కనీస మౌళిక సదుపాయాలు అందించడంలో తాను చేస్తున్న కృషికి అందరు చేయుతనివ్వారని, వారి సహకారంతోనే అభివృద్ధి సాధ్యపడిందని ఆయన అన్నారు. దానికి తోడు మున్సిపాలిటీ కార్యాలయంలోని ఉద్యోగ సిబ్బంది సహకారం తోడైందన్నారు. పట్టణంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టవల్సి ఉందని, అన్ని వర్గాల ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరికి వారి గడపకు చేరే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని కమీషనర్ అయాజ్ అన్నారు. జమ్మికుంట ప్రజల సంపూర్ణ సహకారమే అభివృద్ధి పనులు మరింత ముందుకు పోవడానికి దోహదపడుతున్నాయని ఆయన అన్నారు. రేపు రానున్న కాలంలో అన్ని వార్డుల ప్రజలు ప్రత్యేకంగా, పరోక్షంగా సంపూర్ణ సహకారం అందించి, పట్టణ అభివృద్ధికి తమ వంతుగా అందరు కృషి చేయాలని కమీషనర్ అయాజ్ అన్నారు. ప్రభుత్వానికి టాక్స్‌ల రూపంలో చెల్లించడంలో రాష్ట్రంలోని జమ్మికుంట



మున్సిపాలిటీ ప్రజలు ముందు వరుసలో నిలిచారని, నాకు వచ్చిన ఈ ప్రశంసలు పట్టణ ప్రజలకే దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపాలిటీలో రిపబ్లిక్ డే సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటిలు, అన్ని వార్డుల కౌన్సిలర్లు కమీషనర్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఉత్తమ కమీషనర్‌గా అవార్డు అందుకున్న మున్సిపల్ కమీషనర్‌కు పట్టణ ప్రముఖులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయం

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

సారంగాపూర్ ప్రభాత వార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమ ధ్యేయంగా పని చేస్తుంది అని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాయ కపు గూడెంలో ఆదివారం ప్రజా పాలన గ్రామ సభలో రేషన్ కార్డు, ఇంది రమ్మ ఆత్మీయ భరోసా , రైతు భరోసా , ఇందిరమ్మ ఇళ్లు , అర్హులైన వారికి ప్రోసిడింగ్ కాపీలను పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గత దశాబ్దా కాలం నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళులు గత ప్రభుత్వం చెప్పడమే తప్ప ఎవరికి ఇచ్చింది లేదు అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వం సంవత్సరంలో నూతన రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన వారికి అందజేస్తుంది అన్నారుగతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం రైతు బంధు 10, 000 రూపాయలు కాంగ్రెస్ పార్టీ నూతన ప్రజాపాలన ప్రభుత్వం సంవత్సరానికి 12 ,వేల రూపాయలు ఇస్తుంది అని అన్నారు. ఎంపీడీఓ గంగాధర్,



డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్, వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండ్ర రామ్ చంద్రా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, అధికారులు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు

## ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తాం

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి ప్రభాతవార్త:



ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని కమలాపూర్ గ్రామంలో ఆదివారం ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రభుత్వ పథకాలను ప్రారంభించి వాటికి సంబంధించి లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాగితాలను అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా మంజూరైన 61 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని, 142 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అలాగే 768 మంది లబ్ధిదారులకు రూ. 47 లక్షల విలువగల రైతు భరోసా పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.ధర్మపురి నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో రైతులకు సాగునీరు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలకు సంబంధించి ఎవరైనా అర్హులై ఉండి లిస్టులో తమ పేరు లేకపోతే, అధికారులను సంప్రదించాలని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణ చైతన్య, ఎంపీడీవో రవీందర్ ,ఏఎంసీ చైర్పర్సన్ చిలుముల లావణ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐ నిరంజన్ రెడ్డిని సన్మానించిన ఏఎంసీ చైర్మన్ గోవర్ధన్

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డికి ,కేంద్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం 2025 సందర్భంగా ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపిక అయిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించిన మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ వారితో పాటు మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,బైండ్ల శ్రీకాంత్,భువన్ కుమార్,సమీర్ సర్వార్,జీడుల శ్రీలోక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జిల్లా గ్రంథాల యసంస్థ జగిత్యాల లో శ్రీ బొమ్మన గౌతమ్ రెడ్డి అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ , పర్సన్ ఇంచార్జ్ జిల్లా గ్రంధాల య సంస్థ జగిత్యాల 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ ప్రధాన ఆవిష్కరణ చేసినారు ఈ కార్యక్రమానికి పాఠకులు విద్యార్థిని విద్యార్థులు మరియు గ్రంథాలయ సిబ్బంది శ్రీమతి బి శకుంతల గ్రంథపాలకురాలు మరియు శ్రీ అనిల్ కుమార్ దేవిడ్ రాజుగారు జగదీశ్వర్ రావు మరియు శ్రీ ఎం శంకర్ తదితరులు పాత్రికేయులు హాజరైనారు

## మహిళలకు చీరలు పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త:

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని దుర్గానగర్ లేఅవుట్ కాలనీలో ఏర్పాటు చేసిన వేడుకలో కాలనీ అధ్యక్షులు తూముల రాజేశ్వర్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా కాలనీ పెద్ద మనుషులను అతిథులచే సన్మానించారు. ఈ సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జక్కుల నారాయణ, కోశాధికారి పోకల ఆంజనేయులు, ఉపాధ్యక్షులు చందా రాజేశ్వర్ రావు, దేవేందర్ రెడ్డి, సలహాదారులు మంతిని సంపత్, బాలసాని స్వామి గౌడ్, తూముల అశోక్ రావు, మాజీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మహిళలు తూముల రమాదేవి, జక్కుల ఈశ్వరీ, రేఖ, అమరేందర్, బాలసాని పద్మ తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల సాధనకు టిబిజికెఎస్ ఎల్లప్పుడూ ముందుంటుంది

యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి కార్మికుల హక్కులు, డిమాండ్ల సాధనకు టిబిజికెఎస్ ఎల్లప్పుడూ ముందుంటుందని యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గోదావరిఖనిలోని టిబిజికెఎస్ కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో భారతదేశ ప్రజలు స్వేచ్ఛ సమానత్వంతో రాజ్యాంగాన్ని అనుసరిస్తున్నారని, ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి మాట్లాడారు. యూనియన్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కనకం శ్యాంసన్, జావిద్ పాషా, చెల్పూరి సతీష్, పొలాడి శ్రీనివాసరావు, ప్రవీణ్ కుమార్, ఇందూరు సత్యనారాయణ, చల్లా రవీందర్ రెడ్డి, కొండ్ర అంజయ్య, వాసర్ల జోసెఫ్, సురేందర్, బొగ్గుల సాయి కృష్ణ, గోపి, అప్సర్ పాషా, పులిపాక శంకర్, ప్రదీప్, మార్క వెంకటస్వామి, మీస రాజు, కళధరెడ్డి, మిట్టపల్లి మహేష్, మురళీ, రాజ్ కుమార్, నరేష్, ప్రసాద్, భాస్కర్, ఆరిఫ్, నగేష్ తదితరులున్నారు.

## మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డుపై సంబరాలు

ప్రభాతవార్త ఎలిగేడు:


ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల ఎలిగేడు ఎమ్మార్పీఎస్ నాయకులు సీట్లు పంపిణీ చేసి సంబరాలు చేశారు ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల కార్యక్రమానికి ప్రతి ఇంటి నుండి మాదిగ బిడ్డలు తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బాసంపల్లి శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్ జల్లి రమేష్ నాయకులు సంపత్ ఆసంపల్లి శంకర్ ఇరుగురాల సది బాసంపెల్లి వినోద్ న్యాతరి పోచయ్య కవ్వంపల్లి బాపయ్య మల్లారపు మహేందర్ కవ్వంపల్లి దుర్గయ్య కవ్వంపల్లి నారాయణ కవ్వంపల్లి రాజేశం ఆసంపల్లి అంజయ్య చిలుముల లక్ష్మణ్ మామిడి శంకర్ ప్రభాకర్ బాసంపల్లి రాజేశం సారయ్యలతోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## దేశ ప్రగతిలో ఎన్టీపీసీ పాత్ర కీలకం

ఎన్టీపీసీ రామగుండం సిజిఎం చందన కుమార్ సమంత

గోదావరిఖని, ప్రభాతవార్త:

దేశ ప్రగతిలో ఎన్టీపీసీ పాత్ర ఎంతో కీలకమైందని ఎన్టీపీసీ రామగుండం సిజిఎం చందన కుమార్ సమంత అన్నారు. ఆదివారం పిటిఎస్ కాలనీ మహాత్మ గాంధీ స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ రామగుండం సిజిఎం చందన కుమార్ సమంత హాజరై సిఐఎస్ఎఫ్ సెక్యూరిటీ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీపీసీలోని ఉద్యోగులు సమష్టిగా చేస్తున్న కృషి వల్ల ప్రతి ఏటా రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని అన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఎన్టీపీసీ దేశానికి వెలుగులు అందించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు, ప్రభావిత గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. తదనంతరం ఎన్టీపీసీ కేంద్రీయ విద్యాలయం, సెయింట్ క్లెయర్ హైస్కూల్, సరస్వతి స్కూల్, జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థులు దేశభక్తి గీతాలపై చేపట్టిన నృత్యాలు హోరెత్తించాయి.



## పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:

76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు పద్మావతి కాలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఐదు సంవత్సరాలు తమ వెన్నంటి ఉండి డివిజన్‌ను పరిశుభ్రంగా, సుందరంగా ఉండేందుకు ఎనలేని సేవలు అందించిన శానిటేషన్, రోడ్లు ఊడ్చిన వారికి, డ్రెయిన్ క్లీనర్, మంచినీటి సరఫరా చేసిన వారికి, తడి పొడి చెత్త సేకరించిన కార్మికులకు, శానిటేషన్ సూపర్వైజర్ల శాలువా కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల ప్రజా పరిషత్, తాసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్, జూలపల్లి మండలంలోని వివిధ గ్రామపంచాయతీలో జాతీయ జెండాను ఎగరవేసి, అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ, ఎంపీఓ అనిల్ రెడ్డి, తహసిల్దార్ స్వర్ణలత, డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్, ఎస్సై సనత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజయ్, కొంజర్ల వెంకటయ్య, అమరగాని ప్రదీప్ కుమార్, ఎండి. లాల్ మహమ్మద్, పోలీస్ సిబ్బంది, నాయకులు తదితరులు ఉన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండల ప్రభుత్వ కార్యాలయాలతో పాటు వివిధ గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద వివిధ సంఘాల వద్ద ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ బి యాకన్న, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో తిరుపతి మండల వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో భాస్కర్ ఎస్ ఆర్ ఎస్ పి కార్యాలయం వద్ద డిఈ భాస్కర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై డి రమేష్ , ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ ఎండి సహబజ్ ఖాన్, సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ సుమన్ రెడ్డి అలాగే మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్యదర్శులు అదేవిధంగా కుల సంఘాలు అధ్యక్షులు జాతీయ జెండా ఎగురవేసినారు గణతంత్ర వేడుకల సందర్భంగా ఓదెల జిల్లా పరిషత్ పాఠశాలలో రిటైర్డ్ హెచ్ఎం బొంగోని లింగయ్య అమ్మమ్మ గారైన మార్క రాజ మల్లమ్మ జ్ఞాపకార్థం గత సంవత్సరం పదో తరగతిలో ప్రథమ శ్రేణిలో బి సాహితీ అలాగే ద్వితీయ, తృతీయ గ్రేడులో పాసైన విద్యార్థులకు మెమెంటో మరియు పారితోషికాన్ని అందజేసినారు అలాగే హరిపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అమ్ముల బిక్షపతి యాదవ్ 5వేల విలువగల బహుమతులు విద్యార్థులకు అందజేసినారు ఈ వేడుకలలో మండల అధికారులు పోలీస్ సిబ్బంది ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రామ్మోహన్ చారి , తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గర్రెపల్లి శంకర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ మహేష్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై వెంకటేష్ సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి, ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ శ్రీనివాస్, వ్యవసాయ కార్యాలయం లో ఏవో నాగార్జున, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం కనకయ్య, పశువైద్య కేంద్రంలో పశు వైద్యులు సురేష్, కేడీసీసీ బ్యాంకు లో మేనేజర్ కరుణశ్రీ, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీఓ కిరణ్ యాదవ్ ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు కుల సంఘాలు, ఆటో యూనియన్, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, యూనియన్ల, ఆధ్వర్యంలో వాడవాడలా జెండాలను ఎగురవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గానమైన సదయ్య, నాయకులు జూకంటి శిరీష సబ్బని రాజమల్లు ఎండి మునీర్, బంగారు రమేష్, ఇబ్రహీం, కరుణాకర్, రానవేణ శ్రీనివాస్, మాదాసి సతీష్, మొండయ్య ఆయా శాఖల అధికారులు నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## టీజీఐసీ విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు అందుకున్న గోలివాడ ప్రదీప్ కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ టీజీఐసీ ద్వారా ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో భాగంగా విలేజ్ ఇన్నోవేషన్ 2025 అవార్డును అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గోలివాడ ప్రదీప్ కుమార్ గ్రామ కార్యదర్శి సాగర్ చేతుల మీదుగా ఆదివారం అందుకున్నారు. ఈ సందర్భంగా గోలివాడ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే కొత్త ఆవిష్కరణ చేసినందుకు తనకు విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు 2025 రావడం సంతోషంగా ఉన్నదని అన్నారు. తనకు ఈ అవార్డు అందజేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపల్లి గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామస్తులు ధర్మాజీ శ్రీనివాస్, బోరె రాజ్ కుమార్, గుమ్ముల కిరణ్, గుమ్ముల రాజ్ కుమార్, గుమ్ముల నారాయణ తదితరులున్నారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతుకల సభ కు తరలి వెళ్లాలి

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో ఎస్సీ కుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా ఈ సందర్భంగా అంబాల కొమురయ్య శనిగరపు రమేష్ లు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డప్పులు వెయ్యి గొంతుకల భారీ బహిరంగ సభను హైదరాబాదులో నిర్వహించగా అట్టి భారీ బహిరంగ సభకు భారీగా జనం తరలివెళ్లి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య బిజెపి నాయకులు శనిగరపు రమేష్ గంగారపు శంకర్ శనగరపు శంకర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పొలాస పశు వైద్య ఉపకేంద్రంలో జెండా ఆవిష్కరణ

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త

జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామ పశు వైద్య ఉపకేంద్రం లో ఆదివారం రోజున 76 వ గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా ఘనంగా జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో స్కూల్ పిల్లలతో పాటు ఉపాధ్యాయులు వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ ఆఫీస్ సబార్డినేట్ తదితరులు పాల్గొన్నారు

## పశు వైద్య పశుసంవర్ధక శాఖ స్టాల్ సందర్శించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం జగిత్యాల పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పశు వైద్య పశుసంవర్ధక శాఖ వివిధ రకాల వ్యాక్సిన్ నిల్వ ఉంచిన స్టాల్ ను జిల్లా కలెక్టర్ సత్య ప్రకాష్ సందర్శించారు అనంతరం పశువుల యందు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కుక్కల లో ఉపయోగించే యాంటీ రేబిస్ వ్యాక్సిన్ యొక్క వివరాలను తెలుసుకున్నారు అన్ని వ్యాక్సిలు అందుబాటులో ఉన్నాయా లేదా అని అడిగారు ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ ఎల్ మనోహార్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ హిమజ ఇతర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ పశు వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 76 వ గణతంత్ర వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 76 గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు పుటూరి నవీన్, కార్యవర్గ సభ్యులు, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కమటాల శ్రీనివాస్ మరియు పాత అధ్యక్షులు, ఆర్యవైశ్య కౌన్సిలర్స్, సీనియర్ కొత్త పాత కార్యవర్గ సభ్యులు కొత్తగా ఏర్పడిన కార్యవర్గ సభ్యులు అన్ని ఉన్న ఏరియా సంఘాలు, వ్యాపారులు మరియు ఆర్యవైశ్య సభ్యులు కార్యకర్తలు పట్టణ కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి పట్టణ ఆర్యవైశ్య ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## రూరల్ గ్రామాల్లో ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త

జగిత్యాల మండలం పలు రూరల్ గ్రామాలు జాబి తాపూర్ కండ్లపల్లి తిప్పన్నపేట్ నరసింగాపూర్ రూరల్ పోలీస్ స్టేషన్ ధర్మారం పలు రూరల్ గ్రామంలో జాతీయ జెండా ఎగరవేసి ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పంచాయితీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఏకరూప దుస్తుల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంగన్వాడి కేంద్ర విద్యార్థులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ ధర్మారం గ్రామంలోని అంగన్వాడి ఒకటవ కేంద్రంలో 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా అంగన్వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలు ఏకరూప దుస్తుల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రమేష్. ఉపాధ్యులు రజిత విలాస అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ హేమలత టీచర్ సరిత మాజీ ఉపసర్పంచ్ కోరేపు గంగారాం గిద్దె శంకర్ పాక మల్లెష్ తిరుపతి వినోద్ గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా జగిత్యాల జీఎస్టీ ఆఫీసులో ఘనంగా జెండా ఆవిష్కరించారు. జగిత్యాల జీఎస్టీ స్టేట్ టాక్స్ ఆఫీసర్ ఆనంద్ రావు మరియు జగిత్యాల టాక్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బద్రి నరేష్, మేడిశెట్టి నవీన్, నార్ల శేఖర్ మరియు టాక్స్ బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రగతి పథంలో తెలంగాణ రా ష్ట్రఅభివృద్ధి

### జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రగతి పథంలో తెలంగాణ రాష్ట్రం పయనిస్తుందనీ, రాష్ట్రంలో ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరి కి సకాలంలో అందజేయడం జరుగుతుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది. భారతరత్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ సారథ్యంలో రచించిన భారత రాజ్యాంగం 26 జనవరి 1950 న అమలులోకి వచ్చింది. భారతదేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన అమరవీరులకు, రాజ్యాంగ వేత్తలకు, ఈ సందర్భంగా నా జోహార్లు అర్పిస్తున్నాను. మన రాజ్యాంగంలో పొందుపర్చిన సూత్రాలకు, రాజ్యాంగ ఆదర్శాల సాకారానికి తోడ్పడడం పౌరులుగా మన కర్తవ్యం. మన రాజ్యాంగాన్ని ఆమోదించిన ఏడు దశాబ్దాల్లో భారతదేశం వివిధ రంగాల్లో అద్భుతమైన అభివృద్ధి సాధించింది. మన సాంస్కృతిక వైవిధ్యం బలంగా నాటుకుపోయింది. భిన్నత్వంలో ఏకత్వం మనల్ని ఒక్కటిగా చేస్తుంది. స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశం అన్నిరంగాల్లో గణనీయమైన ప్రగతి సాధించింది. తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తూ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛా, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడుతూ సంక్షేమంలో తెలంగాణ సరికొత్త ఒరవడికి నాంది పలుకుతోంది. రాష్ట్రంలోని ప్రతీ అర్హుడికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దార్శనిక పాలనలో విద్యుత్, నీటిపారుదల, వ్యవసాయ, పరిశ్రమలు, ఉద్యోగ, ఉపాధి కల్పన, అభివృద్ధి సంక్షేమంతో పాటు ఐటీ నుంచి అగ్రికల్చర్ వరకు అన్నిరంగాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధిస్తూ అనతికాలంలో దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నామని చెప్పడానికి సంతోషంగా ఉందన్నారు

## శ్రావణ్ ఇ ఎన్ టీ హాస్పిటల్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ గ్రామం అనంతరంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రావణ్ ఇ ఎన్ టీ హాస్పిటల్ డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో అనంతరం రొడ్డం గ్రౌండ్ లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు ఈ టోర్నమెంట్లో మహేష్ టీం విజేతగా నిలిచింది ఆటలో అద్భుత ప్రదర్శన చేసినందుకు మేన్ ఆఫ్ ది మ్యాచ్ గా నవీన్ జంగా ఎంపికయ్యారు ఈ టోర్నమెంట్లో నవీన్ బత్తిని గాదే మధు నర వేణి గంగాధర్ చెని గణేష్ బొమ్మిడి కార్తీక్ మేతరి సాగర్ సాతారపు బన్నీ శేఖర్ జంగా పాల్గొన్నారు గెలుపొందిన టీమ్ కి అనంతరం కమ్యూనిటీ హాల్లో డాక్టర్ శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు

## రక్తదానం ప్రాణదానంతో సమానం

### డా అట్ల శ్రీనివాస్ రెడ్డి పునరావాస మనస్తత్వవేత్త

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రముఖ పునరావాస మనస్తత్వవేత్త డా అట్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో డైరెక్టర్ వి.రవీందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని డా అట్ల శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది మృతి చెందుతున్నారన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయాలని కోరారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలను నిర్వహించడంలో ముందు వరుసలో ఉన్న అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల డైరెక్టర్ వి.రవీందర్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోలి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ చంద్ర శేఖర్ రెడ్డి, లియో క్లబ్ అధ్యక్షులు కనక, సెక్రటరి అట్ల సాత్విక, ట్రెజరర్ వైశిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

చందుర్తి,జనవరి 26, ప్రభాతవార్త:

చందుర్తి మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి, గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రాజీవ్ చౌక్ వద్ద ఏర్పాటుచేసిన జెండాను ఆవిష్కరించారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీవో ప్రదీప్ కుమార్, తాహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సీహెచ్. శ్రీనివాస్, మహిళ సమైక్య కార్యాలయంలో ఎపీఎం రజిత, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో దుర్గరాజు, పోలీస్ స్టేషన్ లో సీఐ వెంకటేశ్వర్లు, సింగిల్ విండో కార్యాలయంలో ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారి సంపత్, సెస్ కార్యాలయంలో డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, సంక్షేమ వసతి గృహంలో వార్డెన్ రవీంద్ర స్వామి, బిజెపి జెండా వద్ద పార్టీ మండల అధ్యక్షులు మొకేలే విజయేందర్ జాతీయ జెండాల ను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగురవేశారు, ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంద్రమ్మ భరోసా అడ్లూరి లక్ష్మణ్ కుమార్

బుగ్గారం ప్రభాతవార్త 26 జనవరి:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం బీర్సాని గ్రామంలో ఆదివారం రోజున ప్రజాపాలన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని నాలుగు పథకాలను అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు ,గ్రామంలో అర్హులైన 154 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు, 88 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 379 మందికి 45 లక్షల 48 వేల రూపాయల రైతు భరోసా, 33 మందికి రైతు ఆత్మీయ భరోసాకు సంబంధించి పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్గొండ టాలెంట్ టెస్టులో విద్యార్థులకు బహుమతులు

బుగ్గారం ప్రభాతవార్త, జనవరి 26 :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు బహుమతులు గణతంత్ర వేడుకలలో భాగంగా మొన్న జరిగిన టాలెంట్ టెస్ట్ మొదటగా ప్రతిభ.. చూపిన విద్యార్థిని విద్యార్థులు కె.అక్షిత్ కుమార్ (మొదటి బహుమతి 1500/కె.నిరీక్షణ ( రెండో బహుమతి 1000/) బి. చందు (మూడో బహుమతి 500/). బహుమతులు అందించడం జరిగింది దీనికి పిట్టల నర్సయ్య గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు పిట్టల వెంకటేష్ గారు 3000 రూపాయల క్యాష్ ప్రైస్ ను మరియు మెమొంటోలను పంపించడం జరిగింది, బహుమతులను ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి స్పెషల్ ఆఫీసర్ కమిటీ చైర్మన్ చేతుల మీదుగా వారికి అందించడం జరిగింది.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ధర్మారం ప్రభాతవార్త :

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం ఆధ్వర్యం లో ఘనంగా76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ తలమక్కి రవీందర్ శెట్టి జాతీయ పతాకం ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ తలమక్కి రవీందర్ శెట్టి సెక్రెటరీ అబ్దుల్ ముజాహిద్ కోశాధికారి కట్ట రమేష్, రీజియన్ చెర్మెన్ లయన్ తన్నీరు రాజేందర్ జోన్ చైర్మన్ లయన్ కామని శ్రీనివాస్ జిల్లా కోఆర్డినేటర్ లయన్ సామ ఎల్లారెడ్డి జుశి 1 లయన్ ఇప్ప మల్లేశం , లయన్ భూత గడ్డ రవి లయన్ కుంట రాజు . లయన్. విట్ట రవి లయన్ అక్కనపెల్లి చంద్రయ్య . మరియు ప్రైమరీ స్కూల్ టీచర్ ఇస్లావత్ సురేష్ నాయక్ స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు, స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు ,స్వీట్లు ,పంపిణీ చేయడం జరిగింది.

## ఆ కట్టుకున్న స్టాల్స్ మహిళా సంఘాలకు 65 కోట్ల చెక్కుల పంపిణీ

### ఫిష్ మొబైల్ వాహనం అందజేత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఆదివారం 76 వ ,గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా పాలన అధికారి ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పుర ప్రముఖులను, స్వాతంత్ర్య సమరయోధులను, అధికార అనధికారులను కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించారు. అలాగే ఫిష్ మొబైల్ 10 లక్షల గల వాహనాన్ని పంపిణీ చేశారు. మరియు అర్హత గల మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 64, కోట్ల చెక్కును పంపిణీ చేశారు. అనంతరం వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను అయన తిలకించి వివరాలను తెలుసుకున్నారు. 76,వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ బృందం తో గౌరవ వందనం తెలియజేసి. డాగ్ స్క్వాడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో ,ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి, జగిత్యాల, శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్, ఆడువల జ్యోతి, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్లు, బి ఎస్ లత, గౌతమ్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు

## నాలుగు గ్యారంటీల మంజూరు పత్రాల పంపిణీ

### పంపిణీ కార్యక్రమంలో హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలైన నాలుగు గ్యారంటీలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంజూరి పత్రాలను జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని రాంసాగర్ గ్రామంలో ప్రత్యేక అధికారి చరణ్ దాస్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం రోజున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ స్వరూప మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొడిమ్యాల మండలంలోని రాంసాగర్ గ్రామంలో రైతు భరోసా పథకానికి ఎంపికైన 266 మంది లబ్ధిదారులకు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు ఎంపికైన 13 మంది లబ్ధిదారులకు, ఇందిరమ్మ ఇల్లు పథకానికి 85 మంది దరఖాస్తు చేసుకోగా ఎంపికైన 55 మందికి అదేవిధంగా 56 మందికి కొత్త రేషన్ కార్డుల మంజూరు పత్రాలను, 36 మంది రేషన్ కార్డులలో మార్పులు చేర్పులు చేసుకున్న వారికి మంజూరు పత్రాలను ఎంపీడీవో స్వరూప, ఎమ్మార్వో రమేష్, మండల వ్యవసాయ అధికారిని పి జ్యోతి ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇట్టి పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం లబ్ధిదారులకు పత్రాలను అందజేయడం చాలా ఆనందంగా అనిపించిందని లబ్ధిదారుల కళ్ళలో ఆనందం చూసి సంతోషపడ్డామని ఎంపీడీవో అన్నారు. పూర్తి స్థాయిలో లబ్ధిదారులకు పత్రాలను వంద శాతం అందజేశామని ఇంకెవరైనా అర్హులు ఉంటే గ్రామపంచాయతీ లేదా మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగలరని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, ప్రభుత్వాధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో గణతంత్ర దినోత్సవం వేడుకలలో మాజీ మంత్రి పాల్గొన్నారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ర మాజీ మంత్రివర్యులు ..“ జి.రాజేశం గౌడ్ రాష్ట్ర మంత్రులు శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు ప్రభుత్వాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తాడికల్ సహకార సంఘంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

శంకరపట్నం, ప్రభాతవార్త:

మండలంలోని తాడికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కేతిరి మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా గణ సొంత దినోత్సవం నిర్వహించారు 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం పాలకవర్గ సభ్యులు బాకారపు రవి వెంగళ ప్రవీణ్ మాచర్ల పద్మ జులసీను తిరుపతి సమ్మయ్య సిబ్బంది అసిస్టెంట్ సీఈఓ కొరిమి వేణుమాధవ్ క్లర్కు సాయి కుమారు సతీషు అటెండర్ మహేందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## నగదు బహుమతులు అందజేసిన ఎస్ఐ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం మామిడాల పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2023 – 24 సంవత్సరములో పదవ తరగతిలో ప్రథమ ర్యాంక్ సాధించిన అదే గ్రామానికి చెందిన ఒరుగంటి మంజులకు 15 వేలు, రెండవ ర్యాంక్ సాధించిన ముడికే కుమార స్వామికి 7500 ల రూపాయలు నగదు పారితోషికం అందించేందుకు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి కుమారుడు కోడలు చింతల కిరణ్ రెడ్డి, విష్ణు ప్రియ లు ముందుకు రాగా ఆదివారం గణతంత్ర దినోత్సవం వేడుకగా వీణవంక మండల విద్యాధికారి ఉషా రాణి, ఎస్ఐ తోట తిరుపతి చేతుల మీద ఆ విద్యార్థులకు నగదు అందజేశారు. ఈ పారితోషికంను ప్రతి సంవత్సరం కొనసాగిస్తామని వేదిక పై శ్యామ్ సుందర్ రెడ్డి ప్రకటన చేశాడు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రానికి చెందిన నీల సాయికిరణ్ గత కొంత కాలం క్రితం మాదిగ కులానికి చెందిన మరుపాక రమ్య (26) అనే యువతి ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. గత కొంత కాలంగా కట్నం తేవాలని భర్త సాయికిరణ్ శారీరకంగా, మానసికంగా గురిచేయగా మనస్థాపానికి గురై ఇంట్లో ఉరేసుకొని ఆదివారం ఆత్మహత్యకు పాల్పడింది. దీనిపై మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన మృతురాలి మేన మామ కొమ్ము శ్యామ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## మందకృష్ణ ఫ్లెక్సీ కి పాలాభిషేకం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ కు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం రాత్రి ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. మాదిగల అభివృద్ధి కోసం సంక్షేమం కోసం 30 సంవత్సరాలుగా మందకృష్ణ చేసిన కృషికి అవార్డు రావడం గుర్తింపుగా భావిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షునికి సన్మానం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని శ్రీరాముల పేట గ్రామంలో ఇటీవల నూతనంగా నియమించబడిన వల్భాపూర్ గ్రామస్తుడైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి ఆదివారం గ్రామానికి ఆ గ్రామ నేతలు కుర్మిండ్ల తిరుపతి, మందారపు నరేష్, కొండాల్ రెడ్డి, సంపత్, శ్రీనివాస్ రెడ్డి, మహేష్, సదయ్య, నారాయణ లతో పాటు తదితరులు ఘనంగా సన్మానించారు.

## గ్రామాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని అన్ని గ్రామాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీలలో గ్రామ కార్యదర్శులు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులు జాతీయ జెండా ఆవిష్కరించి గణతంత్ర వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ డైరెక్టర్లు, మహిళ నాయకురాలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగధనుల కృషి ఫలితమే నేటి మన భారతదేశం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

త్యాగధనుల కృషి ఫలితమే నేటి మన భారతదేశం అని కిట్స్ కళాశాల సెక్రటరీ, మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా కళాశాల సెక్రటరీ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ హాజరై మాట్లాడుతూ... మనం అనుభవించే ఈ స్వాతంత్రం ఎంతోమంది త్యాగధనుల కృషి ఫలితం అని, వారి ఆశయాలను నెరవేర్చే విధంగా పనిచేయాలని అన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ మాట్లాడుతూ.. సాంకేతిక శాస్త్రీయ రంగాలలో భారతదేశము సాధిస్తున్న అంశాలను తెలిపారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎన్‌సిసి క్యాడేట్స్ పరేడ్ నిర్వహించారు. అనంతరం స్టూడెంట్స్ యాక్టివిటీ సెంటర్, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎన్‌సిసి అధికారి, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ మేజర్ రవీంద్రబాబు, ఫిజికల్ డైరెక్టర్ వివి శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ త్యాగాన్ని గుర్తించి పద్మశ్రీ అవార్డుతో సత్కరించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

– జమ్మికుంటలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

– డప్పు కళామండలి హుజురాబాద్ ఇంచార్జీ ఆకినపల్లి శిరీష

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు రావడం మాదిగ జాతి గర్వించదగ్గ విషయమని, మందకృష్ణ మాదిగ త్యాగాన్ని గుర్తించి పద్మశ్రీ అవార్డుతో సత్కరించిన కేంద్ర ప్రభుత్వానికి కళా మండలి హుజురాబాద్ ఇంచార్జీ ఆకినపెల్లి శిరీష కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం జమ్మికుంటలో డప్పుల కళామండలి హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షురాలు ఆకినపల్లి శిరీష ఆధ్వర్యంలో మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్వీట్లు పంచి, బాణాసంచాలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ సంస్థను స్థాపించి సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సుదీర్ఘ కాలంగా అలుపెరగని పోరాటం చేస్తున్న మంద కృష్ణ కు పద్మ శ్రీ అవార్డు రావడం మాదిగ జాతికి గర్వకారణం అని ఆమె కొనియాడారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు తిప్పారపు సంపత్ అతిథులుగా డప్పుల కళా మండలి రాష్ట్ర కో ఆర్డినేటర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ రామంచ భరత్, సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు రుద్రారపు రామచంద్రం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆదిత్య, డప్పు కళామండలి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు బోయిని సమ్మయ్య, రాష్ట్ర నాయకులు మారేపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాం, జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, హుజురాబాద్ మండల నాయకులు ఎర్ర శ్రీధర్, మొలుగూరు శ్రీనివాస్, రాజు, వీణవంక మండల నాయకులు మధునయ్య తదితరులు పాల్గొన్నారు.

## బంజేరుపల్లి లబ్దిదారులకు ప్రొసిడింగ్ పంపిణీ

ముఖ్య అతిథి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మారం ప్రభాతవార్త :

పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం బంజేరుపల్లి గ్రామంలో ఆదివారం రోజున ప్రజాపాలన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని నాలుగు పథకాలను మండల స్థాయి అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించి,గ్రామంలో అర్హులైన 48 మంది లబ్దిదారులకు రేషన్ కార్డులు,143 మందికి ఇందిరమ్మ ఇళ్ళు,320 మందికి రైతు భరోసా,11 మందికి రైతు ఆత్మీయ భరోసాకు సంబంధించి సాంక్షన్ ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఎంసీ చైర్మన్ రూప్ల నాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలు అందుతాయని రానివారు ఎవరు ఆందోళన చెందవద్దని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ అన్నారు. పైలెట్ గ్రామమైన గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో ఆదివారము ప్రభుత్వము అమలు చేసిన సంక్షేమ పథకాలు పండుగ వాతావరణం లో కొనసాగింది, మండల ప్రత్యేక అధికారి రాఘవేందర్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్గొన్నారు. గ్రామంలో చివరి అర్హుని వరకు సంక్షేమ పథకాలు అందడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రివర్గము పథకాలు అందించేందుకు కృత నిశ్చయంతో ఉన్నట్లు వెల్లడించారు. అర్హులై ఉండి రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ భూపతి, ఎంపీ ఓ రాజేశ్వర్ గౌడ్, ఏపీవో అరుణ, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ లతోపాటు పార్టీ నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అట్టహాసంగా.. గంద్రపల్లి, ధర్మరాజుపల్లి, బోగంపాడు, శ్రీరాములపేట, దేశరాజుపల్లి గ్రామాలలో.. నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభం

- ఇది నిరంతర ప్రక్రియ

– ఒడితల ప్రణవ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా మండలానికి ఒక గ్రామంలో, అట్టహాసంగా ప్రారంభించిన నాలుగు సంక్షేమ పథకాలను కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని గంద్రపల్లి, ధర్మరాజుపల్లి, బోగంపాడు, శ్రీరాములపేట, దేశరాజుపల్లి గ్రామాలలో ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఆయా మండలాల ప్రత్యేక అధికారులు, హుజురాబాద్ ఆర్డీవో రమేష్‌బాబు, తహసిల్దార్ కనకయ్య, ఎంపిడివోలు, వ్యవసాయ శాఖ అధికారులు అట్టహాసంగా పథకాలను ప్రారంభించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 18మందికి, ఇందిరమ్మ ఇండ్లు 21మందికి, రేషన్ కార్డులు 89మందికి, రైతు భరోసా 355మందికి అందజేసారు. ఈ సందర్భంగా ధర్మరాజుపల్లి గ్రామంలో నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలను వారి కలలను, నెరవేర్చే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలు ప్రారంభించడం, అభివృద్దికి శుభసూచకం అన్నారు. ఇంత వరకు దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ ప్రభుత్వం నాలుగు పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను ప్రారంభించడం రాష్ట్ర ప్రజల అదృష్టమని ఒడితల ప్రణవ్ అన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

తంగళ్ళపల్లి,జనవరి 26,ప్రభాతవార్త:

తంగలపల్లి మండల వ్యాప్తంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారము ఘనంగా జరిగాయి.మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు,స్వచ్ఛంద సంస్థలు,కుల సంఘాల నాయకులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జయంతి కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ,పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రామ్మోహన్, సిరిసిల్ల,నేరెళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్యాక్స్ చైర్మన్లు బండి దేవదాస్,కోడూరు భాస్కర్,మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్,మండల బిజెపి పార్టీ కార్యాలయంలో వేన్నమనేని శ్రీధర్ రావు,మండల యాదవ సంఘం కార్యాలయంలో మండల అధ్యక్షులు గోగు మల్లేశం యాదవ్ లు జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛంద సంస్థలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.గణతంత్ర వేడుకలు పురస్కరించుకొని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

## ఉత్తమ ఉద్యోగికి ప్రశంసా పత్రం అందజేత

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:

మండలంలో కేంద్రములోని ఇందిరా క్రాంతి పథములో పని చేస్తున్న ఉద్యోగికి ఉత్తమ ఉద్యోగ అవార్డు లభించింది . ఐకెపి లో క్లస్టర్ కోఆర్డినేటర్ గా పని చేస్తున్న ఒల్లాల వెంకటేశం కు ఉత్తమ ఉద్యోగి అవార్డు రావడముతో ఆదివారం జిల్లా కేంద్రములో జరిగిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝ చేతుల మీదుగా అవార్డు పత్రం అందుకున్నారు . అవార్డు రావడం సంతోషంగా ఉందని వెంకటేశం పేర్కొన్నారు . రాబోయే రోజుల్లో ఇంకా కష్టపడి నా ఉద్యోగ విధిని నిబద్ధతతో నిర్వహిస్తానని ఆయన తెలిపారు .

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:

మండలంలోని అన్ని గ్రామాల్లో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆది వారం ఘనంగా నిర్వహించారు . తహశీల్దార్ కార్యాలయంలో తహ శీల్దార్ ఫారూఖ్ , మండల పరిషత్ లో ప్రత్యేక అధికారి రామకృష్ణ , స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై శ్రీకాంత్ గౌడ్ , వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి , విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో వైద్యాధికారి ఆవిష్కరించారు.

## అర్హులకు ఎంపిక పత్రాలు అందజేత

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల్లో అర్హులైన లబ్దిదారులకు ఆదివారం పత్రాలు అందించారు .గణతంత్ర దినోత్సవము పురస్కరించుకుని మండలంలోని సిరికొండ గ్రామములో ఏర్పాటు చేసిన గ్రామ సభకు మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రారంభించిన రైతు భరోసా ,ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇళ్ళు ,ఆహార భద్రత పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు . అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి చేతుల మీదుగా అర్హులైన లబ్దిదారులకు పత్రాలు అందించారు .ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఫారూఖ్ ,ఎంపిడివో శశికళ , ఆర్ ఐ షఫీ , ఆయా శాఖల అధికారులు ,గ్రామస్తులు పాల్గొన్నారు .

## రాఘవేంద్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ....

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మండలం ముంజంపల్లి గ్రామంలోని క్రికెట్ క్రీడాకారులకు ఆదివారం కరీంనగర్ రాఘవేంద్ర హాస్పిటల్ డా.గాజర్ల శరత్ కుమార్ రెడ్డి టీషర్ట్స్ పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్. శరత్ కుమార్ రెడ్డి



యువతను ఉద్దేశించి మాట్లాడుతూ పల్లెలు దేశానికి పట్టుకొమ్మలని యువత సన్మార్గంలో పయనిస్తూ ఉన్న ఊరుకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావలని సూచించారు. క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీరదారుఢ్యానికి ఎంతగానో దోహద పడుతాయాన్నారు. యువత చెడు వ్యాసనాలకు బానిసలు కాకుండా చదువుతో పాటు క్రీడల్లో రానిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించి, అందరికి ఆదర్శంగా నిలువాలని డా.శరత్ కుమార్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర హాస్పిటల్ మేనేజ్ మెంట్ ఇంచార్జ్ తుమ్మనపల్లి వెంకటేశ్వర్ రావు, గ్రామస్తులు సంద శివశంకర్, కైరి తిరుపతి గౌడ్, గాలిపెల్లి సంతోష్, పొత్తూరి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు నాలుగు ప్రతిష్టాత్మక పథకాలను అధికారులు ప్రారంభించారు.

*శంకరపట్నం ప్రభతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా



పథకాలను ఆదివారం ప్రత్యేక అధికారి నాగార్జున ఆధ్వర్యంలో పథకాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి నాగార్జున మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే నాలుగు పథకాలు తప్పకుండా అందుతాయని అన్నారు. గ్రామాల్లో లబ్ధిదారుల గుర్తింపు నిరంతర ప్రక్రియని అర్హులైన వారు రాలేదని ఆందోళన చెందవద్దని జాబితాలో లేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని, కార్డుల జారీ ప్రక్రియ ముగిశాక ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నాగార్జున వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీధర్ తహసిల్దార్ బత్తుల భాస్కర్ ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ ఎం పి ఓ నరేందర్ మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## శంకరపట్నం లో బిజెపి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

*శంకరపట్నం, ప్రభుతవార్త*

శంకరపట్నం మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనీల్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి సామూహికంగా రాజ్యాంగ పీఠికను చదివి అంబేద్కర్ ఆశయాలు కొనసాగించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దొంగల రాములు, దాసరపు నరేందర్, కొయ్యడ అశోక్, పడాల వెంకటలక్ష్మి, రాసమల్ల శ్రీనివాస్, బిజిలి సారయ్య, పోతునూరి రాజు, బొజ్జ సాయి ప్రకాష్, ఎల్కపెల్లి సంపత్, నిమ్మశెట్టి సంపత్, గూళ్ల రాజు, చెరుకు శివ, మెడిశెట్టి రాజేష్ మండల కార్యవర్గ సభ్యులు వివిధ గ్రామాల బూతు అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కేంబ్రిడ్జ్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు..

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మానకొండూరు మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ పాఠశాలలో గణతంత్ర




దినోత్సవ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ అంజలి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల కరస్పాండెంట్ దుంపటి అంజలి జాతీయ జెండాను ఎగరవేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు..ఊటూర్ లో ఉచిత వైద్య శిభిరం...

*మానకొండూర్, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ఊటూర్ గ్రామంలో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఊటూర్ సొసైటీ అధ్యక్షుడు, లయన్స్ క్లబ్ లయన్ ముద్దసాని ప్రదీప్ రెడ్డి ఆదివారం తెలిపారు. కంటి చూపుతో బాధపడుతున్న ప్రజలు ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని, ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రదీప్ రెడ్డి కోరారు.

## శంకరపట్నం లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*శంకరపట్నం, ప్రభాత వార్త*

భారత రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వాడవాడలా ఆదివారం పాఠశాలలో, సచివాలయాలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు వద్ద ఆయా ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆదివారం ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బత్తుల భాస్కర్ లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశస్వాతంత్రం కోసం పూజ్య మహాత్మ గాంధీ నేతఅత్వంలో అహింసా మార్గంలో పయనించి ఈ దేశానికి స్వాతంత్రం తీసుకొని రావడం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు గ్రామాల ప్రజాప్రతినిధులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## మానకొండూరులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

*మానకొండూర్ ప్రభాతవార్త :*

మానకొండూరు మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం మండల ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వరలక్ష్మి, పోలీస్ స్టేషన్లో సీఐ లక్ష్మీనారాయణ, జాతీయ జెండా ఎగురవేసి వేడుకలు నిర్వహించారు. అలాగే ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయాల్లో, గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట, వివిధ కుల సంఘాలు, యువజన సంఘాలు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థులకు క్రీడ పోటీల నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. దేవంపల్లి, మానకొండూర్, గట్టుదు ద్దనపల్లి, ఊటూరు సొసైటీ ఆధ్వర్యంలో సంఘాల చైర్మన్ జెండా ఎగరవేశారు. బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో పార్టీ అధ్యక్షులు కంది రాజిరెడ్డి, రవీంద్ర చారి, శేఖర్ గౌడ్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తాడికల్ సహకార సంఘంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

*శంకరపట్నం, ప్రభాతవార్త*


మండలంలోని తాడికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్



కేతిరి మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా గణ సొంత దినోత్సవం నిర్వహించారు 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం పాలకవర్గ సభ్యులు బాకారపు రవి వెంగళ ప్రవీణ్ మాచర్ల పద్మ జులిసీనా తిరుపతి సమ్మయ్య సిబ్బంది అసిస్టెంట్ సీఈఓ కొరిమి వేణుమాధవ్ కర్రు సాయి కుమారు సతీషు అటెండర్ మహేందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

*కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:*



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో ఆదివారం గణతంత్ర దినోత్సవం వేడుకలు జరిగాయి. కరీంనగర్ లోని పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్స్ వద్ద కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, కమీషనరేట్ పరిపాలన కార్యాలయం (సిపిఓ) వద్ద అడిషనల్ డిసిపి లక్ష్మి నారాయణలు జాతీయ పతాకాలను ఎగురవేశారు.ఈ కార్యక్రమాల్లో కమీషనరేట్ లోని పోలీసు ఉన్నతాధికారులు, మినిస్ట్రీరియల్ విభాగం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## తాళం పగలగొట్టి బంగారం ఎత్తికెళ్ళిన గుర్తు తెలియని వ్యక్తులు

*శంకరపట్నం, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో గుర్తుతెలియని వ్యక్తులు బంగారం వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లిన ఘటన లో శంకరపట్నం మండల పరిధిలోని కేశవపట్నం గ్రామానికి చెందిన గుర్రం అనిత, తన ఇంటిలో జీవనోపాధి కొరకు కిరాణ షాప్ నడుపుకుంటున్నారు శనివారం సాయంత్రం తన బంధువుల ఇంట్లో ఫంక్షన్ ఉండగా హన్మకొండకు వెళ్లారు ఆదివారం ఉదయం తిరిగి తన ఇంటికి వచ్చి చూసేసరికి షాప్ రేకులకు ఉన్న స్క్రూలు విప్పి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి దొంగతనానికి పాల్పడి కిరాణా షాప్ నుండి బంగారి నగలు వెండి వస్తువులు, కిరాణం సామాను దొంగిలింపబడిందని వాటి విలువ సుమారుగా 5 లక్షల వరకు ఉంటుందని గుర్ర అనిత కేశవపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఫిర్యాదు మేరకే కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు,ఎస్సై కొత్తపెల్లి రవి తెలిపారు

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలి

## జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉంచాలి

### ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,ప్రభాతవార్త

76వ భారత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు ఆదివారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత దేశం అని అన్నారు. భారతరత్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ సారథ్యంలో రచించిన భారత రాజ్యాంగం 26 జనవరి 1950న అమలులోకి వచ్చిందన్నారు. భారతదేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన అమరవీరులకు, రాజ్యాంగ వేత్తలకు, ఈ సందర్భంగా నా జోహార్లు అర్పిస్తున్నానని చెప్పారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉంచాలని తెలిపారు.కరీంనగర్ జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ఇప్పటివరకు క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలించగా జిల్లాలో దాదాపు 2 లక్షల 10 వేల మంది ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ఈ దరఖాస్తులను అధికారులు సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణ ఆడబిడ్డలు రాష్ట్ర నలుమూలలకు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. జిల్లాలో 9 డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు 3 కోట్ల 14 లక్షల 82 వేల మంది మహిళలు ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని తెలిపారు.. మహిళలు 125 కోట్ల 50 లక్షల రూపాయల లబ్ది పొందారన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 20 వేల 474 మంది పేదలకు ఉచిత చికిత్స అందించామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో కొత్తగా 163 చికిత్సలను ప్రభుత్వం చేర్చిందన్నారు.ఈ పథకం ద్వారా మొత్తం 1837 చికిత్సలకు ఉచిత వైద్యం అందుతోందన్నారు. హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రిలో ఉన్నత ప్రమాణాలను పాటించినందుకు నేషనల్ క్వాలిటీ ఎసురెన్స్ స్టాండర్డ్ అవార్డుకు ఎంపిక అయిందన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 రూపాయలకే వంట గ్యాస్ ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు జిల్లాలో 1 లక్ష 43 వేల 899 గ్యాస్ కనెక్షన్లకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని చెప్పరు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వినియోగించే ప్రతి ఇంటికీ ఉచిత విద్యుత్ ఇస్తున్నామని అన్నారు.ఈ పథకంతో జిల్లాలో ఇప్పటివరకూ 1 లక్ష 64 వేల 74 కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందన్నారు.దీనికి గానూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకూ 5 కోట్ల 9 లక్షల 91 వేల 851 రూపాయలను సబ్సిడీగా చెల్లించిందన్నారు. జిల్లాలో 2 లక్షల రూపాయల వరకు రైతుల రుణాలను జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 4 విడతలలో కలిపి 79 వేల 541 మంది రైతులకు 622 కోట్ల 6 లక్షల రూపాయలను మాఫీ చేయడం జరిగిందన్నారు.

జిల్లాలోని 344 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో దాదాపు 14 కోట్ల రూపాయలతో మౌలిక వసతులు కల్పించామన్నారు.157 ప్రభుత్వ పాఠశాలల్లోని దాదాపు 30 వేల మంది విద్యార్థులకు ఒక జత షూ, 3 జతల సాక్స్ ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. వివిధ రంగాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు నైపుణ్యం సాధించేందుకు టెడ్ ఎడ్, ఒలంపియాడ్, యాక్టింగ్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసంతో పాటు కెరియర్ కౌన్సిలింగ్ పై నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నామని చెప్పరు. జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 68 వేల 488 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం, ప్రతి నెల 396 టన్నుల సన్న బియ్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ ప్రకటించిన కామన్ డైట్ మెనూను జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో శుక్రవారం సభ నిర్వహించడం జరుగుతోందన్నారు మహిళల ఆరోగ్యం, పోషకాహార స్థితిని మెరుగుపరిచేందుకు, సామాజిక సమస్యలు పరిష్కరించేందుకు ఈ సభ తోడ్పాటునిస్తుందన్నారు.జిల్లాలో స్నేహిత కార్యక్రమం ద్వారా అన్ని పాఠశాలల్లోని విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా మహిళలందరికి సుమారు 50 వేల రూపాయలు ఖరీదు చేసే 59 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా చేయిస్తున్నామని అన్నారు. ఈ వేడుకల్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి, జిల్లా అధికారులు, ఎమ్మెల్యేలు






### కెల్లెడులో బాలుడి మృతి..

### తన కొడుకు మృతి పై తండ్రి అనుమానం..

మానకొండూర్. ప్రభాతవార్త:

మండల పరిధిలోని కెల్లెడు గ్రామంలో కనకం వశీకర్ (12) సంవత్సరాల బాలుడి మృతి పై తన తండ్రి విద్యాసాగర్ అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేపట్టారు. గ్రామస్తులు, మృతుడి తండ్రి విద్యాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. పచ్చునూర్ గ్రామానికి చెందిన కనకం విద్యాసాగర్ మండలంలోని కెల్లెడు గ్రామానికి చెందిన వరలక్ష్మితో వివాహం జరగగా, వీరిద్దరికీ కూతురు, కొడుకు వశీకర్ ఉన్నారు. విద్యాసాగర్ గత కొన్ని ఏళ్ల తర్వాత రెండో వివాహం చేసుకున్నారు. రెండవ భార్యతో విద్యాసాగర్ అలుగునూర్ లో జీవిస్తున్నాడు. మొదటి భార్య పిల్లలతో కలిసి అత్త మామ ఇంటి వద్దనే ఉండేది. వారిద్దరి మధ్య గొడవ జరగడంతో మొదటి భార్య పిల్లలను తీసుకొని స్వగ్రామమైన కెల్లెడు గ్రామంలో ఉంటుంది. శనివారం సాయంత్రం తన కొడుకు



కు మెడకు ఉరి పడి మృతి చెంది నట్లు గ్రామస్తులు తెలిపారు. తన కొడుకు కు ప్రమాదవశత్తు ఉయ్యాల ఊగుతూ ఉరి పడలేదని, మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేపట్టారు. మానకొండూరు సిఐ లక్ష్మీనారాయణ ఘటన స్థలానికి చేరుకొని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మీరు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు. మృతుడు వశీకర్ తిమ్మాపూర్ లోని మైనార్టీ హాస్టల్లో ఏడవ తరగతి చదువుతున్నాడు. తన కొడుకు మృతిపై అనుమానం ఉందని పూర్తి విచారణ చేపట్టాలని పోలీసులకు తండ్రి గోడు వెళ్ళబోసుకున్నాడు.

### వార్త యూనిట్ ఆఫీస్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం కరీంనగర్ జిల్లా యూనిట్ కార్యాలయం అల్గునూర్ లో జరిగాయి..ఈ వేడుకల్లో భాగంగా జిల్లా యూనిట్ కార్యాలయంలో జాతీయ జెండాను కరీంనగర్ జిల్లా స్టాఫ్



రిపోర్టర్ కురుకుంట్ల అజయ్ కుమార్ ఆవిష్కరించారు.అనంతరం గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతరత్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ సారథ్యంలో రచించిన భారత రాజ్యాంగం 26 జనవరి 1950న అమలులోకి వచ్చిందని ఆయన తెలిపారు.భారతదేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన అమరవీరులకు జోహార్లు అర్పిస్తున్నానని అన్నారు.భారత రాజ్యాంగం గొప్పతనం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.ఈ వేడుకల్లో యూనిట్ కార్యాలయం సిబ్బంది వెంకటేశ్,శేఖర్,రమేశ్,వేణు, రంజిత్ కుమార్,భాను, ప్రసాద్,సరోజనలు పాల్గొన్నారు.

### అల్ఫోర్స్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

భారతదేశ రాజ్యాంగం చాలా గొప్పనైనదని,ఇతర దేశాలకు స్ఫూర్తిదాయకమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా++ వి. నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్ మైదానంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో దేశ ఔన్నత్యాన్ని, జాతీయ నాయకుల త్యాగాలను చాటిచెప్పేలా



నిర్వహించబడినటువంటి అల్ఫోర్స్ గణతంత్ర ఉత్సవ్ 2025 వేడుకలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై జాతీయ నాయకుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి పూలమాలలు వేసి త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించి ప్రసగించారు. అనంతరం విద్యార్థులు విభిన్నరీతిలో తెలంగాణ రాష్ట్ర ఔన్నత్యాన్ని మరియు దేశ సంస్కృతిని ప్రతిబింబించేలా ప్రదర్శించిన గౌరవ వందనాన్ని వారు స్వీకరించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి నేడు ప్రపంచంలో ప్రత్యేకత సంతరించుకున్నదన్నారు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు నాంది అని తెలుపుతూ డా బి. ఆర్. అంబేడ్కర్ భారతదేశ ప్రజలకు ఎనలేని సేవలు చేశారన్నారు. వారి కఠోర శ్రమ, నిరంతర కృషితో భారత రాజ్యాంగాన్ని అతి తక్కువ సమయంలో రూపొందించి ప్రపంచంలోనే మిగతా దేశాలకు ధీటుగా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### పారమితలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

నగరంలోని పారమిత విద్యాసంస్థలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా++ ఇ.ప్రసాదరావు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ,విద్యార్థులచే వేయబడిన పిరమిడ్ లు అందరినీ అలరించాయి.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా++ఇ.ప్రసాదరావు విద్యార్థులకు,తల్లితండ్రులకు ,ఉపాధ్యాయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, వినోద్ రావు, రాకేశ్, అనూకర్ రావు, వి.యు.యం.ప్రసాద్, టి.యస్.వి.రమణ, హనుమంత రావు, ప్రిన్సిపల్స్, వైస్ ప్రిన్సిపల్స్, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.